ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఆదివారం 14-09 -2025 | సంపుటి: 27 సంచిక: 153

Sunday 14- 09- 2025 | Vol.No 27 Issue No .153

హైదరాబాద్ Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.1.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA

www.visionandhra.in



విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక

తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను


సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674


# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- రెండేళ్ల తరువాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- శాంతియుత వాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు




**ఇంఫాల్,సెప్టెంబరు13 :** మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో



## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
- మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

మిగతా2లో..

## జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరువాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల
- భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ



## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

- సాకారానికి నిధిని ఏర్పాటు చేయండి
- సుప్రీం ధర్మాసనం సూచన

మిగతా2లో..

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్

- బిజెపి అధ్యక్షుడు రామ్ డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబరు13 :** యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



మిగతా2లో..

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

- కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్



**హైదరాబాద్,సెప్టెంబర్13 :** ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ

మిగతా2లో..



## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

- అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి

**హైదరాబాద్,సెప్టెంబరు13 :** ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్

మిగతా2లో..

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

- తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబరు13 :** కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర



మిగతా2లో..

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్
- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

మిగతా2లో..

## ఆర్ కృష్ణయ్యకు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 13: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ

మిగతా3లో..

## వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

- తుది దశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు
- పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు



**విజయనగరం,సెప్టెంబరు13 :** భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు.

మిగతా2లో..

## రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

- కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు
- జిల్లాల ఎస్పీలతో సిఎం చంద్రబాబు

**అమరావతి,సెప్టెంబరు13 :** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశర చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ



మిగతా2లో..

## సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

- జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు



**అమరావతి, సెప్టెంబర్13 :** రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్

మిగతా2లో..

మొదటిపేజీ తరువాయి..

# దేశానికి మణిహారం మణిపూర్

జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్పూర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించకుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్లలో మోదీ పర్యటన సాగనుంది.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమగ్రవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉండి కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నిటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉ దాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఆ నీటిని బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

న్యూఢిల్లీ,సెప్టెంబరు13: పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్వర్క్ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు- ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో ÷-ధసైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు. నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా -ల్గ÷కె-మోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్కు పెట్టబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.' అని చంద్రబాబు అన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు.

# దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

గ్యాంగ్టక్,సెప్టెంబరు13 : దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్వర్క్తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్లు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు.

# జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

న్యూఢిల్లీ,సెప్టెంబరు13 : తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపూర్లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్ను ప్రారంభించారు.

# ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ-మ్లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎ-క్సై-÷-సజ్శాఖ పట్టు-కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్ను పట్టు- కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు- సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.హైదరాబాద్లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు- చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టు-బడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టు-కున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

సిద్ధిపేట,సెప్టెంబరు13 (ఆర్ఎన్ఎ): గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సిద్ధిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# వచ్చే జూన్లో ఎగరనున్న విమానాలు

విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ-కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు- గుర్తించామని చెప్పారు. మార్చి, ఏప్రిల్లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ- కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ- పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. -టె-ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు-బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు. రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలు దశలో 22 ఏరో బ్రిడ్జులు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ- 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు.

# సంపాదకీయం

## విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరపున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

## రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి




తిరుపతి : రిటైర్ అయినా కూడా తమ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ రిటైర్డ్ ఉద్యోగ సంఘం ఏపి రాష్ట్ర కమిటి అధ్యక్షులు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్మయి, ట్రెజరర్ నారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుణశేఖర్ లు ఆవేదన వ్యక్తం చేసారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ 2018-2021 సంవత్సరాల కాలంలో డిఏ అరియర్స్ ఇవ్వలేదని, ప్రభుత్వం ఆమోదించినప్పటికి చెల్లింపులు మాత్రం జరగలేదన్నారు. హెడ్ ఆఫీసులో పని చేసిన సిబ్బంది మాత్రమే తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా 2020 నుండి రిటైర్ అయిన వారికి రిట్మెంట్ బెనిఫిట్ ఇంత వరకు ఇవ్వలేదని, హెడ్ ఆఫీసులో వారికి మాత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇంక్రిమెంట్స్, ప్రమోషన్ ఇంక్రిమెంట్స్, పిఆర్సి, సాలరీ అరియర్స్ ఇంకా పెండింగులో వున్నాయని తెలిపారు. మెడికల్ బిల్స్ శాంక్షన్ కాకుండా 65 మంది మృతి చెందారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన తమపై ప్రభుత్వం దయ చూపించి తమ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున ప్రభుత్వాన్ని ఉద్దేశించి వారు విజ్ఞప్తి చేసారు.

## వైభవంగా సాగిన వాగ్దేవి నృత్యక్షేత్ర వార్షిక ఉత్సవం

హైదరాబాద్ సెప్టెంబర్ 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ భరతనాట్య సంస్కృతిక నృత్య కళా సంస్థ "వాగ్దేవి నృత్యక్షేత్ర" ఆధ్వర్యంలో "నర్తన 25" పేరిట ఏర్పాటు చేసిన రెండవ వార్షిక నృత్య ఉత్సవం కార్యక్రమం కనుల పండుగగా సాగింది. బషీర్‌బాగ్ భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో శుక్రవారంనాడు వాగ్దేవి నృత్యక్షేత్ర భరతనాట్య నృత్య కళా సంస్థ వ్యవస్థాపకురాలు నాట్య గురువు ఆశ్రిత నేతృత్వంలో నిర్వహించిన ఈ నృత్య వైభవం కార్యక్రమంలో భరతనాట్యం నృత్యాలను అభ్యసిస్తున్న చిన్నారులు ఎంతో శృతిపక్వంగా, లయబద్ధంగా, భావ, రాగ, తాళాలకు అనుగుణంగా నృత్యాంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. నేత్రపర్వంగా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ లోక్‌సభ సభ్యుడు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా గురువు జయలక్ష్మి నారాయణన్, గురువు ఇందిరా కుమారి, గురువు తాడేపల్లి ఉమాశంకర్, గురువు తాడేపల్లి సుబ్బలక్ష్మి పాల్గొని అద్భుతంగా నృత్యాంశాలను ప్రదర్శించిన చిన్నారులు ఎం. శరణ్య, డి. చిత్ర హాసిని, వై. దివ్య, జి. లక్షిత, బి. ప్రసన్న ఇతర విద్యార్థులను



అభినందించి వారికి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డులను అందజేసి అభినందించారు. భారతీయ సంస్కృతిని సంప్రదాయ నృత్యాలను భావితరాలకు అందిస్తున్న గురువు ఆశ్రితను ప్రశంశించారు. వాగ్దేవి నృత్యక్షేత్ర చైర్మన్ నాగరాజు, భరత్ కుమార్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకుడు మోతుకూరి సోమశేఖర్ నాయుడు



ఐరాల, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్. నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు. రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ను కమాండ్ కంట్రోల్ రూమ్ మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారు. కేంద్రం అండతో.. సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగువారికి అండగా... ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైంది. నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడం జరిగింది. ఇందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , నారా లోకేష్ కి , అధికార యంత్రాంగానికి అభినందనలు , కృత్ఞతలు తెలియచేస్తున్నాననిటిడిపి సీనియర్ నాయకుడు మోతుకూరి సోమశేఖర్ నాయుడు తెలిపారు.

## ఔవుట్సోర్సింగ్ కార్మికులవేతనాలు చెల్లించాలి

ఖమ్మం సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు జీతాలు 15 600 చెల్లించాలని 60 జీవో ని అమలు చేయాలని తదితర డిమాండ్ల మీద ఖమ్మం జిల్లాలో రెండు రోజుల నుంచి సమ్మె ప్రారంభించారు ఈరోజు రామాలయం రోడ్ లోనే గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా టియుసిఐ ఏఐటీయూసీ మద్దతు తెలిపింది, ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ అధికారుల యొక్క నిర్లక్ష్యం వల్లనే కార్మికులు సమ్మె చేస్తున్నారు 15 600 జీతం ఇచ్చిన అధికారులు 2020 వరకు ఇచ్చి ఇప్పుడు తగ్గించడం విడ్డూరంగా ఉందని వారు ఆరోపించారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచవలసిన అధికారులు గతంలో ఇచ్చిన జీతాలను తగ్గించి కార్మికులను ఇబ్బందులు గురి చేయడం తగదని వారన్నారు, దపాలుగా అధికారులతో చర్చించిన ఫలితం లేకపోవడంతో అనివార్యంగా కార్మికులు సమ్మెబాట పట్టారని దీనివల్ల జిల్లాలో విద్యార్థుల చదువులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోకుండా వ్యవహరించడం సరి అయింది కాదని వారు అన్నారు, అదేవిధంగా పెండింగ్లో ఉన్న వేతనాలు ట్రెజరీల ద్వారా వెంటనే చెల్లించాలని డిమాండ్




చేశారు ఒకవైపు కోర్టులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులుస్తుంటే ఇచ్చిన జీతాలను తగ్గిస్తున్నారు ఇది చాలా ఆశ్చర్యంగా ఉందని వారు అన్నారు ఉమ్మడి జిల్లాలో అధికారులు వెంటనే జోక్యం చేసుకొని 60 జీవో ని అమలు చేసి వారికి గతంలో ఇచ్చిన 15 600 జీతాలను వెంటనే చెల్లించాలని వారిని పేర్మినెంట్ చేయాలని వారి డిమాండ్ చేశారు కార్మిక వర్గం న్యాయమైన డిమాండ్లను అధికారులు పట్టించుకోకపోతే కార్మికుల తరపున పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అధికారులకు తెలియజేస్తున్నాం ఈ ధర్నా కార్యక్రమాలు సీతామహాలక్ష్మి కే శ్రీనివాస్ ఆజాద్ , రాకేష్ భరత్ తదితరులు వారికి మద్దతు తెలియజేశారు

## సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వద్దిరాజు, కేటీఆర్



ఖమ్మం సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): పోలీసులు అక్రమ కేసు బనాయించి వేధింపులకు గురి చేస్తున్న టీ న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివరావు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు పరామర్శించి తాము కొండంత అండగా ఉంటామని భరోసానిచ్చారు.యూరియా కోసం అగచాట్లు పడుతున్న రైతుల గురించి వార్తలు సేకరిస్తున్న సాంబశివరావుపై ఖమ్మం జిల్లా కొణిజర్ల పోలీసులు అక్రమ కేసు బనాయించడం తెలిసిందే.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం మధ్యాహ్నం ఖమ్మం బంగారయ్య నగర్ లోని సాంబశివరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావుకు ఫోన్ చేసి సాంబశివరావు సతీమణి శ్రీదేవితో మాట్లాడించారు.పోలీసు కేసుతో అధైర్యపడవద్దని, తమతో పాటు బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని శ్రీదేవిని కేటీఆర్ పరామర్శిస్తూ భరోసానిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే,ప్రశ్నించే,వార్తలు రాసే,ప్రసారం చేసే విలేకరుల పై,సోషల్ మీడియా వారియర్స్, సామాజిక కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేయడం పరిపాటిగా మారిందని కేటీఆర్ ఆవేదన చెందారు.ఇలాంటి పరిస్థితుల్లో అధైర్యపడకుండా, పిల్లలు కలత చెందకుండా చూసుకోవాలని,మీ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని కేటీఆర్, రవిచంద్రలు సాంబశివరావు సతీమణి శ్రీదేవి,అత్త మల్లమ్మ, కూతురు సహస్రలకు ధైర్యం చెప్పారు.

## బోథ్ లో లోక్ అదాలత్ రాజీమార్గమే రాజమార్గం : జిల్లా ప్రధాన న్యాయమూర్తి




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( విజన్ ఆంధ్ర) జాతీయ లోక్ ఆదాలత్ లో బాగంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ కోర్టు లో నిర్వహించిన లోక్ అదాలత్ కు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కే ప్రభాకర్ రావ్.. మాట్లాడుతూ రాజి మార్గమే రాజ మార్గం అని తెలియజేస్తూ , లోక్ అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. అనంతరం నూతన కోర్టు భవనాన్ని పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి (మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్) కె.సందీప్ రాజి ద్వారా క్రిమినల్ కేసులు 34 మరియు సివిల్ తగాదాలు 01 నేరం ఒప్పుకోవడం ద్వారా 22 అలాగే ఎక్సైజ్ కేసులు 60 క్రిమినల్ కేసులు, ఎస్ టి సి కేసు లు 429 పరిష్కరించడం జరిగింది, అలాగే బ్యాంక్ తగాదాలు ఇచ్చోడ ఎస్బిఐ మరియు ఎస్బిఐ బోథ్ కి సంబంధించి 32 కేసులు పరిష్కరిస్తూ 46 లక్షల రూపాయలు రికవారి గా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీధర్ , లోక్ అదాలత్ బెంచ్ మెంబెర్స్ ఆడేపు హరీష్ , గంగాసాగర్ న్యాయవాదులు అంగద్ కేంద్రే గారు మరియు కోర్టు సిబ్బంది కక్షి దారులు పాల్గొన్నారు

## మెజారిటీతో ఎంపీ-ఎమ్మెల్యే కాలనీ అధ్యక్షుడిగా హనుమంత్ రెడ్డి

### అభినందనలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బట్టా పాలకృష్ణ



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ఎంపీ-ఎమ్మెల్యే కాలనీ అధ్యక్ష ఎన్నికల్లో మెజారిటీ ఓట్లతో విజయం సాధించిన కాంగ్రెస్ నాయకుడు కొలన్ హనుమంత్ రెడ్డి కు పార్టీ కార్యకర్తల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బట్టా పాలకృష్ణ స్వయంగా హనుమంత్ రెడ్డి ని కలసి అభినందనలు తెలియజేశారు. అతని విజయం పార్టీ బలపరిచే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని పాలకృష్ణ పేర్కొన్నారు. "కాలనీ అభివృద్ధితో పాటు కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కాంగ్రెస్ శక్తివంతం కావడానికి అందరం కలసి కృషి చేస్తాం" అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, ఎండీ జకీర్ తో పాటు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు ఏకమై కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ విజయపథంలో దూసుకుపోతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం -కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర): కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనే తన ధ్యేయమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా తరుణ ఎన్ క్లేవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు , పారిశుద్ధ్యం, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమస్యలతో పాటు దోమలు అధికంగా ఉన్నందున ఫాగింగ్ చేయించాలని, కార్పొరేటర్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...స్థానికులు తన కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. వెంటనే ఎలక్ట్రికల్ ఏఇ శ్రీనివాస్ తో మాట్లాడి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీ పెంచాలని కోరారు. అదే విధంగా వీధి దీపాల సమస్యపై స్ట్రీట్ లైట్స్ ఏఇ వెంకటేష్ తో మాట్లాడారు. దోమల బెడద నివారణకు ఫాగింగ్ ముమ్మరం చేయాలని



ఎంటమాలజీ ఏఈ వనజను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ జయకు మార్, సెక్రటరీ సురేష్, కమిటి సభ్యులతో పాటుగా, ఈస్ట్ ఆనంద్ బాగ్ వెల్ఫేర్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, కోశాధికారి రవికుమార్, బీజేపీ నాయ కులు ఓం ప్రకాష్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్యకు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ

భవన్ లోని వారి కార్యాలయంలో మర్యాదలకు కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడు, ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.



## షిర్డీ హిల్స్ బస్తీలో పాదయాత్ర -సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న కార్పొరేటర్ జగన్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్ శనివారం షిర్డీ హిల్స్ బస్తీలో పాదయాత్ర నిర్వహించారు. ప్రజలతో మమేకమై వారి ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్ పాల్గొనగా, షిర్డీ హిల్స్ బస్తివాసులు పెద్ద ఎత్తున హాజరై పాదయాత్రను విజయవంతం చేశారు. బస్తీ సమస్యలపై దృష్టి సారించి ప్రజలతో నిత్యం ఉంటూ, వారికోసం పనిచేస్తున్న కార్పొరేటర్ జగన్ కి షిర్డీ హిల్స్ బస్తీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మన



బస్తీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టె నాయకుడు దొరకడం అదృష్టం" అని షిర్డీ హిల్స్ ప్రెసిడెంట్ బండ మహేందర్ అన్నారు.

# ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

## డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడండి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర): “విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని,ఇలాంటి నూతన స్కీం ల పట్ల,నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందనీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐ పీ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.




ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న తీరు,సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యడ్ చేస్తారని, వారు అంతకు ముందు పెట్టినా ఇన్వెస్ట్మెంట్, వచ్చినా ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చెయ్యగా వాటిని నమ్మీ మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగుతుందని, మొదట చిన్నా చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని, ఎక్కువ అమౌంట్ పెట్టాక రెస్పాండ్ కారని, అలాగే ఇంకో విధానంలో నెక్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చెపిస్తూ, వీక్ ఎండ్ లలో సక్సెస్ మీటింగ్ లు పెడుతూ ఎక్కువ మందిని జాయిన్ చేపించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని జాయిన్ చేసేలా ప్రోత్సహిస్తారని, ఎక్కవ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబడులు పెట్టాక ఒకే సారి కంపని ఎత్తేస్తారని, ప్రజలు ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి,ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.

మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు.

కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు పేస్ బుక్ వాట్సాప్, టెలిగ్రామ్,ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్,ఈమెయిల్,ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యాలని,ఆలస్యం విషం అత్యాశ కొంప ముంచుతుందనే నానుడి మాటలను మనసా వాచా కర్మణా నమ్మండి” అని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమాంట్ ను హోల్డింగ్ చెపించడం,గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని అన్నారు.

## కాణిపాకం పురవీధుల్లో వైభవంగా విమానోత్సవం



కాణిపాకం, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం 17వ రోజు విమానోత్సవ సేవ వైభవంగా వరసిద్ధి వినాయక స్వామి వారు చాప్పారం పై కాణిపాకం పురవీధుల్లో స్వామి వారిని గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఆలయ అధికారులు, విమానోత్సవ వాహన ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షతన ఖమ్మం ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ కృష్ణ 71వ పుట్టినరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి కృష్ణన్న కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు పేద వర్గాల కోసం 45 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న బీసీల ఆరాధ్య దేవుడు ఆర్ కృష్ణ, బీసీలకు చట్ట సభలో 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు విద్యా ఉద్యోగ ఉపాధి లో మన వాటా మనకు దక్కే విధంగా పార్లమెంట్లో బిల్లు పెట్టి రిజర్వేషన్లు సాధించేవరకు మనందరం కలిసి పోరాడదాం అని చట్టసభల్లో రిజర్వేషన్ ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలి ఆర్ కృష్ణ రాజ్యసభలో మాట్లాడి బీసీలకు రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుదాం అని ఖమ్మం జిల్లా నుంచి మరొకసారి ఆర్ కృష్ణ అన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు జిల్లా తరపున తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అనుముల సోమయ్య రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ రాష్ట్ర కార్యదర్శి అనసూరి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ యాదవ్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు గూడూరు హరీష్ గణేష్ రసూల్ నరేష్ పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను కలిసిన మంద సంజీవరెడ్డి

### గద్వాల గర్జనకు హాజరైన బీఆర్ఎస్ నేతలు



బోడుప్పల్, సెప్టెంబర్ 13 (విజన్ఆంధ్ర ప్రతినిధి): గద్వాలలో జరుగుతున్న “గద్వాల గర్జన” బహిరంగ సభకు బయలుదేరిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని వారి నివాసంలో ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ మెంబర్ మంద సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కాన్వాయ్ లో కలిసి సభకు బయలుదేరారు. ఈ సంధర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ గద్వాల గర్జన సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని, కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత శక్తివంతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోర్రెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఉన్నారు.

## మొట్ట మొదటి ఆర్ఎంపి డాక్టర్గా స్టెల్లా జోసెఫ్ మృతి



భూపాలపల్లి జిల్లా 13 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర): ఈరోజు భూపాలపల్లి పట్టణంలో మొట్ట మొదటి మన క్రైస్తవుడు భూపాలపల్లి మొట్ట మొదటి ఆర్.ఎం.పి గా వైద్య సేవలు అందించినటు వంటి డాక్టర్ జోసెఫ్ స్టెల్లా (73) అనారోగ్యంతో వృతి చెందినాడు. భార్య ఇద్దరు బిడ్డలు ఒక కుమారుడు ఉన్నారు. ఒక కూతురికీ పుట్టుకతో మాటలు రావు. స్టెల్లా జోసెఫ్ మృతి పట్టా పలువురు నివాళులర్పించినారు. ఆ దేవుడా కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని ప్రేయర్ చేశారు.నివాళులు అర్పించిన వారిలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రాజేష్ , మరియు సభ్యులు, కృష్ణ కాలనీ పరపతి సంఘం అధ్యక్షుడు భాగవతం బిక్షపతి, పలువురు నవాళులర్పించినారు

## షాద్ నగర్ లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ**

**ర్యాలీకి హాజరైన మత పెద్దలు, మైనార్టీ నేతలు, యువకులు, చిన్నారులు**

**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**







రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్13(విజన్ ఆంధ్ర): మనిషి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు కృషిచేసిన మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని స్థానిక మైనార్టీ నేతలు, మత పెద్దలు అన్నారు. మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పటేల్ రోడ్ లోని మసీద్ నుంచి మొదలై షాద్ నగర్, ఫరూఖ్ నగర్ లోని ముఖ్య విధుల్లో నుంచి ఫరూక్ నగర్ లోని మసీద్ వరకు చేపట్టిన ఈ ర్యాలీకి ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నేతలు, యువకులు, చిన్నారులు భారీగా తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా ఇస్లామిక్ కవితలను, పాటలను ఆలపించి ఇళ్లనూ, మసీదులనూ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మిలాద్ ఉన్ నబి అనేది ఇస్లామిక్ పండుగని, ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలను జరుపుకుంటామన్నారు. ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది శాంతి, దయ, కరుణ వంటి ఆయన బోధనలను పాటించాలని యువకులకు సూచించారు. షాద్ నగర్లో జరిగిన ఈ వేడుకలు హిందూ ముస్లిం ఐక్యతను చాటి చెప్పేలా జరిగాయని, గత వారంలో గణేష్ ఉత్సవాలు ఉన్నందున ఈ శుక్రవారానికి మార్చుకొని వేడుకలు జరుపుకోవడం జరిగిందని వారు వివరించారు. వీరి నిర్ణయంతో అటు గణేష్ ఉత్సవాలు, ఇటు మిలాద్ ఉన్ నబీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయని, ఈ వేడుకలు ఐక్యమత్యానికి ప్రతీకగా నిలిచాయని పలువురు కొనియాడారు.

భారీగా పోలీస్ బందోబస్త్

షాద్ నగర్ లో జరిగిన ఈ వేడుకలకు ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పటేల్ రోడ్డులోని మసీద్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పూర్తి అయ్యేవరకు పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. షాద్ నగర్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ అత్యంత వైభవంగా నిర్వహించాలని, హిందూ ముస్లిం ఐక్యతను చాటి చెప్పేలా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నేతలు పోలీసుల సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బందోబస్ లో సిఐలు, ఎస్సైలు, కానిస్టేబుల్స్ ఉన్నారు. ర్యాలీలో ముస్లిం మత పెద్దలు, నేతలు, యువకులు, చిన్నారులు భారీగా పాల్గొన్నారు.

## విద్యానగర్ సమగ్ర అభివృద్ధి కోరుతూ పాదయాత్ర ప్రారంభించిన కార్పొరేటర్ జ్యోతి రెడ్డి



ఖమ్మం, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): నగరపాలక సంస్థ కైకొండాయిగూడెం, పాండురంగాపురంలలోని ఒకటి, నాలుగు డివిజన్లలో విస్తరించి ఉన్న విద్యానగర్ సమగ్ర అభివృద్ధి కోరుతూ, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు ఈరోజు ఉదయం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి ఈ కాలనీలో నివాసం ఉంటున్నప్పటికీ కార్పొరేషన్ మరియు ప్రభుత్వం ఏ విధమైన అభివృద్ధి చర్యలు చేపట్టలేదని, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, వీధిలైట్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. రోడ్లకు నెంబర్లు కేటాయించి బోర్డులు పెట్టడం కూడా కనీసం చేయలేదని, దానితో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడకక్కడ నిలిచిపోయి దోమలతో రోగాలు వ్యాప్తి చెందడంతో పాటు బురద రోడ్లు వలన వాహనాల్లో వెళ్లే వారు జారి పడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ “సిటీజెన్ బడ్డీయాప్ లో” విద్యానగర్ పేరు చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాలనీలో నివసిస్తున్న ప్రజల సమస్యల మీద సర్వే నిర్వహించి ఖమ్మం కార్పొరేషన్ మేయర్ కు, కమిషనర్ కు ప్రాతినిధ్యాలు చేశామన్నారు. కాలనీలో 250 ఇళ్ళు, 350 కి పైగా కుటుంబాలు, 1200 జనాభా నివసిస్తున్నప్పటికీ, ఖమ్మం, పాలేరు రెండు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్నప్పటికీ మారుమూల గ్రామాల కన్నా అధ్వాన్నంగా ఉందని, తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, సమస్యల పరిష్కారానికి ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులతో పాటు ఖమ్మం, పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉన్న ఇరువురు మంత్రులు ప్రాధాన్యతనిచ్చి కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ హాజరైన నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం తన శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నానని,రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నాని మిగిలిన సమస్యల పరిష్కారం కోసం కూడా కాలనీవాసులతో కలిసి పాటుపడతానని హామీ ఇచ్చారు. TSUTF జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు, రైతు సంఘం నాయకులు బత్తిన ఉపేంద్ర సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బానోత్ బాలు నాయక్, జాలాది లెనిన్, గోదా వెంకట నాగమల్లేశ్వరరావు, బండి నాగేంద్ర, వసుంధర, తూము రాంబాబు, రబ్బానీ,జగదీష్, వెంకటేశ్వరరెడ్డి,రేగులగడ్డ రామరావు, బసవ నాగేశ్వర రావు, పద్మ, పద్మారాణి, శ్రీనివాస్,మస్తాన్ బి, శంకర్రావు, కృష్ణ, మహేష్, నారాయణరావు, ఉద్దండుషరీఫ్, సోమయాచారి, రమేష్, రాములు, డాక్టర్ వెంకటేశ్వర్లు, అపర్ణ, సరిత, రవికిరణ్, వసంత లక్ష్మి తదితర మొత్తం 100 మందికి పైగా రెండు గంటల పాటు పాదయాత్ర నిర్వహించారు.

## ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు

### జడ్జీలతో భేటీ అయిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి







నిజామాబాద్, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ తో కంది భేటీ

### ఆదిలాబాద్ సమస్యలపై సీఎంకు వినతులు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి శనివారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో కలిసిన కంది శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఆదిలాబాద్ అభివృద్ధిపై తనకు ప్రత్యేక విజన్ ఉందని, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యపరంగా అన్ని రంగాల్లో ఆదిలాబాద్ ను ముందుకు తీసుకెళ్ళే విజన్ డాక్యుమెంట్ త్వరలో ప్రకటిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాలని, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కందిని ఆదేశించారు. సిసిఐతో పాటు స్థానిక అంశాలపై వినతులు సమర్పించగా, సానుకూలంగా స్పందించారు. త్వరలో తాను ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తానని సీఎం చెప్పారు.

# కేసుల త్వరితగతిన పూర్తి చేయడానికి లోక్ అదాలత




నిర్మల్ సెప్టెంబర్ 13( విజన్ ఆధ్ర జిల్లా ప్రతినిధి): కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ కేర్ ఆఫ్ వెంకటాపురం మూవీ పోస్టర్‌ను విడుదల చేసిన గౌరవ నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

### టీజర్ లాంచ్ కి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానం అందజేసిన డైరెక్టర్ విక్రమ్ రాథోడ్



నిర్మల్ సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ):నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ నటుడు రౌడీ సింగర్ నటిస్తున్న రంజిత్ కేర్ ఆఫ్ వెంకటాపురం సినిమా పోస్టర్ ను ఈరోజు గౌరవ నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరీ రావు గారు నిర్మల్ జిల్లా మండల కేంద్రంలోనీ డిసిసి క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీన నిర్మల్ జిల్లా కేంద్రంలోని RK ఫంక్షన్ హాలులో జరగబోయే టీజర్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరీ రావు గారిని డైరెక్టర్ విక్రమ్ రాథోడ్, కున్ను ప్రవీణ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు మరియు ఇట్టి చిత్రానికి నేరడిగొండ మండలం అరెపల్లీ గ్రామానికి చెందిన విక్రమ్ ఆర్ అనే అబ్బాయి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేటీకే 6 ఇంక్లైన్ గనిలో ప్రమాదం

### రూఫ్ బోల్ట్ కూలడంతో రాదండి మండేయ్య అనే కార్మికుడికి తీవ్ర గాయాలు హాస్పిటల్ కు తరలింపు..



భూపాలపల్లి జిల్లా 13 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే 6 ఇంక్లైన్లో గనిలో టాప్ రూఫ్ బోల్ట్ కులడంతో రాదండి మండేయ్య (57) ఎంప్లాయి నెంబర్ 02351685 అనే సింగరేణి కార్మికుడు తీవ్ర గాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వెంటనే గమనించిన సింగరేణి అధికారులు ఆ రూపు బోల్ట్ కూలిన కార్మికుని హుటాహుటిన భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేటీకే 6లో 15 లెవెల్ వన్ సిమ్ లో విధులు నిర్వహిస్తున్న మొండయ్యపై ఒక్కసారిగా పై కప్పు నుండి 6 ఫీట్ల బండ ఆయన పై పడడంతో ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. మోకాలు, తొంటి విరగటం జరిగింది. ప్రమాద విషయం తెలుసు కున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్,మోటపలుకుల రమేష్ లు పరామర్శించి జరిగిన సంఘటన విషయాలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.

## ఊరిపోసుకొని మృతి చెందిన వివాహిత పిల్లల చదువులకు కాంగ్రెస్ నేతల అభయం




విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13: ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో మూడు రోజుల క్రితం ముగ్గురు పిల్లలు కలిగిన వివాహిత ఈరవేణి రమ్య ఉరిపోసుకొని బలవన్మరణం చెందగా ఆమె కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. తల్లిని కోల్పోయిన ముగ్గురు పిల్లలు లాస్య, ప్రణయ్ ,శశాంక్ ల చదువులు కొనసాగించేందుకు సిరిసిల్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ముగ్గురు పిల్లల చదువులకు ప్రభుత్వ ద్వారా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మృతురాలీ భర్త ఇరవేణి కృష్ణ గల్ఫ్ దేశంలో ఉపాధికై వెళుతున్నందున ఆ కుటుంబానికి, పిల్లలకుఇబ్బందులు తలెత్తకుండా వారిని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పనులకు రూ 5 లక్షలు కేటాయిస్తా : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర): ఆనంద్ బాగ్ లోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలని శనివారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి సభ్యులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి కోరారు. ఎంపీ రాజేందర్ చొరవతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆర్ యుబీ, ఆర్ ఓబీ పనులు నూటికి 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో ముందుకు తీసుకెళుతున్నందుకు ఈ సందర్భంగా వారు, ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. దీనికి స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ...ఆనంద్ బాగ్ లో ఎంఎం టీఎస్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పనులకు ప్రస్తుతం రూ 5 లక్షలను కేటాయిస్తానని, భవిష్యత్ లో అదనంగా మరింత సహాయం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్ ఆర్ యుసీసీ సభ్యులు నూర్, శాస్త్రీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయోద్య మానికి శ్రీకారం చుట్టిన గాడిచర్ల : ఎస్ వి. సూర్యనారాయణ



ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర): గ్రంధాలయోద్యమ నాయకుడిగా తెలుగు జాతికి విశేష సేవలనందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి గాడిచర్ల హరిసర్వోత్తమరావు. స్వాతంత్ర్య సమర యోధుడుగా, పత్రికా రచయితగా, సాహితీకారుడుగా గాడిచర్ల బహుముఖ సేవలనందించారు. సెప్టెంబర్ 14 గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి.గాడిచర్ల 1883 సెప్టెంబర్ 14వ తేదీన కర్నూలులో భాగీరథీబాయి, వెంకటరావు దంపతులకు జన్మించారు. వారి పూర్వీకులు కడప జిల్లా సింహాద్రిపురం గ్రామానికి చెందినవారు. కర్నూలు, గుత్తి, నంద్యాలలో ఆయన ప్రాధమిక, ఉన్నత విద్య నభ్యసించారు. చదువుకునే ఆర్థిక స్తోమత లేనప్పటికీ ప్రతిభా పారితోషకాల సహాయంతో 1906లో మద్రాసులో ఎం.ఏ. డిగ్రీని పూర్తిచేసారు. తరువాత రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతుండగా 1907 లో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారు. ఆ తరువాత ఆయన పత్రికా రంగంలో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు ప్రారంభించిన 'స్వరాజ్య' అను తెలుగు పత్రికలో సహసంపాదకుడుగా చేరారు. 1924లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సభల సమయంలో 'హిందూస్థాన్ సేవాదళ్' ఏర్పాటులో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. 1930 నుంచి గ్రంధాలయోద్యమంపై దృష్టిపెట్టారు. ఆంధ్ర గ్రంధాలయ సంస్థకు 1934 నుంచి జీవితాంతం అధ్యక్షుడుగా వున్నారు. గ్రంధాలయ కార్యకర్తలకు, వయోజన విద్యాఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలను రచించడమేకాకుండా వారికి శిక్షణా శిబిరాలను నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్రను పోషిస్తూ 1952లో జరిగిన అఖిలపక్ష సదస్సుకు అధ్యక్షత వహించారు. పత్రికా రచయితగా, సంపాదకుడుగా, పుస్తక రచయితగా ఆయన బృహత్తరమైన కృషి చేసారు. 1916 నుండి 1918 వరకు ప్రముఖ దినపత్రిక ఆంధ్రపత్రికకు ఆయన తొలి సంపాదకుడుగా పనిచేసారు. ది నేషనలిస్ట్, మాతృసేవ, అడల్ట్ ఎడ్యుకేషన్ రివ్యూ, కౌముది, ఆంధ్రవార్త అను పత్రికలకు సంపాదకత్వం వహించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం 'సౌందర్యవల్లి' అను పత్రికను నడిపారు. స్పిరిట్యువల్ స్వదేశీ నేషనలిజం, శ్రీరామ చరిత్ర, పౌర విద్య, అబ్రహం లింకన్ చరిత్ర, వయోజన విద్య అను పుస్తకాలను వ్రాసారు. ఎంఏ డిగ్రీ పొందిన ఆంధ్రులలో ఆయన రెండవవారు. తన సాహిత్య కృషిలో భాగంలో హరిసర్వోత్తమరావు కొత్త పదాలను సృష్టించారు. ఎడిటర్ అను ఆంగ్ల పదానికి సంపాదకుడు అను తెలుగు పదాన్ని ఆయన ప్రవేశపెట్టారు. 1928 లో కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు ఆయన 'రాయలసీమ' అను పేరు పెట్టారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు తన కవితలో హరిసర్వోత్తమరావును ఆంధ్రుల పాలిట దేవుడుగా వర్ణించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి గాడిచర్ల హరిసర్వోత్తమరావు 1960 ఫిబ్రవరి 29వ తేదీన పరమపదించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం నాడు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అన్ని పథకాల లబ్ధిని మహిళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసికట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, ఇటు హైదరాబాద్ రహదారికి ,నాగార్జునసాగర్ రహదారికి చేరువలో ఉండటం, పెట్రోల్ పంపు తో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా,సూపర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏ ఐ జి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని, కనగల్ లో పి హెచ్ డి లో గ్లూకోమా సెంటర్ ఏర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటి పాములలో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళలు బాగా పనిచేస్తే ఆర్థికంగా పురుషులతో పాటు, సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని, చిన్న సంఘాల ద్వారానే మహిళల్లో ధైర్యం వస్తుందని, ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే మహిళ ముందడుగు వేస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రతి ఇంటికి రుణం వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించగా, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లాలో కోటీ 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలు రాష్ట్రంలో ఆదాయం అర్జించారని, ప్రభుత్వము మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యం, పిల్లల చదువు, పౌష్టికాహారం అందించాలని, గ్రామాలలో గృహహింసకు వ్యతిరేకంగా మహిళలకు తోడుగా నిలవాలని, ఆరోగ్యం, సామాజిక భద్రత చూసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు.ఐఓసిఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్బంగా మంత్రి ఫిష్ ఔట్లెట్ ను ప్రారంభించారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు



ఖమ్మం బ్యూరో , సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబుర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు మరియు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే అత్యుత్తమ మార్గం

## జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ప్రశాంతమైన జీవన విధానానికి రాజీమార్గమే అత్యుత్తమ మార్గం అని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. భార్య భర్తల మధ్య వచ్చే తగాదాల వల్ల ఎన్నో రకాల కేసులు నమోదయితున్నాయని అన్నారు. వరకట్నం కేసు, గృహ హింస కేసు, హిందూ వివాహ చట్టం ప్రకారం కేసు, జీవన భృతి కేసు తదితరాలు నమోదవుతున్నాయని వీటన్నిటికీ భార్యాభర్తల మధ్య సుహృద్భావమే పరిష్కారమని అన్నారు. ఒక కేసులో రాజీ పడినట్లయితే మిగతా అన్ని కేసులు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. పూర్వకాలంలో రోడ్డు ప్రమాదాల కేసులు తక్కువగా నమోదయ్యేవని కానీ, ప్రస్తుత పరిస్థితులలో రోడ్డు ప్రమాద కేసులు సర్వసాధారణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లయితే కక్షిదారుల విలువైన సమయము మరియు డబ్బు కూడా ఆదా అవుతుందని అన్నారు. కోర్టులలో కేసులు తీర్పు అయినట్లయితే వాటిపై అప్పీలుకు వెళ్లే అవకాశం ఉంటుందని కానీ, లోక్ అదాలత్ అవార్డుపై అప్పీలు ఉండదని ఇది సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని న్యాయమూర్తి వివరించారు. జాతీయ లోక్ అదాలత్ కు సహకరిస్తున్న న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు తక్కువ సమయంలో అంతిమమైన పరిష్కారం లభిస్తుందని కావున అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడినట్లయితే అంతకుముందు ఆ కేసులో ఏవైనా కోర్టు ఫీజు చెల్లించినట్లయితే దానిని తిరిగి పొందవచ్చు అని ఆమె తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఏ. ప్రేమ్ చందర్ మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్ అర్వపల్లి, న్యాయవాదులు, భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ బ్యాంకులు, కెనరా బ్యాంక్ అధికారులు, భారత్ సంచార్ నిఘం లిమిటెడ్, మరియు ఇతర బ్యాంక్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకొని కలిసి ఉంటున్న భార్యాభర్తలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించి వారికి మొక్కను బహుకరించారు.

## ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా అవగాహన నడక



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడక నిర్వహించినట్లు ఐఎస్‌సీసీఎం హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధి డా.మణిమాల రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'సెప్సిస్‌ను ఆపండి-ప్రాణాలు కాపాడండి' అనే అంతర్జాతీయ థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా సెప్సిస్ లక్షణాలు, ముప్పు కారకాలు, త్వరగా గుర్తించి చికిత్స, తదితరాల గురించి వివరించారు. సెప్సిస్ వల్ల ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా కొన్నికోట్ల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఐఎస్‌సీసీఎం ప్రతినిధులు, డా.శ్యాం సుందర్, డా.చందన, డా.వెంకట రమణ, డా.భవానీ ప్రసాద్, డా.శ్వేత తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు.

## ఘనంగా ఆర్. కృష్ణయ్య 71వ జన్మదిన వేడుకలు




విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) సెప్టెంబర్ 13: రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని అగ్రహారం హనుమాన్ దేవాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య 71వ జన్మదిన వేడుకలు ఈరోజు జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అర్చన కార్యక్రమం నిర్వహించి, వారి ఆరోగ్యం, దీర్ఘాయువు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి పర్శరాములు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాలు నాగారం కొమురవ్వ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కాసారం అరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మారావేణి మహేష్, పెరుగు పర్శరాములు, మహిళా మండల అధ్యక్షురాళ్లు బాధ పోచవ్వ, వేములవాడ టౌన్ అధ్యక్షురాలు చందనగిరి అఖిల, అలాగే ఆకుల లత, చొక్కాల నిరంజని, దేవేంద్ర, రాజేశ్వరి, మమత, రాదారపు లావణ్య, మొగుళోజి నర్సయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య సేవలు, సామాజికంగా ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. బీసీ సమాజ అభివృద్ధికి ఆయన చూపిస్తున్న మార్గదర్శకత్వాన్ని కొనియాడారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్: రిమాండ్ కు తరలింపు

విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13: ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బండలింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరి మనోహర్,కు సంబంధించిన ట్రాక్టర్ ను శుక్రవారం రోజున పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, శనివారం రోజున ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ అయిన గూడూరి మనోహర్ ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ కు పంపించామని. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.

## నేరేడ్ మెట్ పోలీసులకు సన్మానం



మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర): ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనల తలెత్తకుండా పీస్ ఫుల్ గా జరిగేలా చర్యలు తీసుకున్నందుకు నేరేడ్ మెట్ పోలీసులను ఘనంగా సన్మానించారు. మైనంపల్లి యువసేన అధ్యక్షుడు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో సిఐతో పాటు పోలీస్ సిబ్బందినిమర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మద్ది అగమయ్య, కొలుపుల అనిల్ కుమార్, దారన్ కుమార్, సతీష్ కుమార్, మిశ స్వామి, కృష్ణ, ధర్మష్ ,చంటి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## నలంద కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు




జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ మీరంతా జెన్ జెడ్ యువత అని జెన్ జెడ్ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నేపాల్ యువత మనకు చూపించారని మీరు కూడా మీ యొక్క తెలివితేటలు, ఉత్సాహాన్ని, శక్తి యుక్తులను సరియైన దారిలో గనక ఉంచితే ఏదైనా సాధించగలరని మిమ్మల్ని సరియైన దారిలో నడిపించడానికి నలంద కళాశాల ముందుంటుందని కళాశాల ఇచ్చే కార్యక్రమాలను సూచనలను పాటిస్తూ విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శవంతమైన జెన్ జెడ్ యువతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిచే గత సంవత్సరం కార్పోరేట్ ఉద్యోగాలు సాధించిన, క్యాంపస్ సీట్లు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బిఎస్సి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్**
**జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

ఖమ్మం బ్యూరో , సెప్టెంబర్-13( విజన్ ఆంధ్ర): రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్‌లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని,



కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## 232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం
## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా 232 కోట్ల రూపాయలతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్మించిన ఏ ఆర్ డి ఎస్ పి రెసిడెన్సి క్వార్టర్స్ , సీఐ,ఎస్ఐ క్వార్టర్లను, శిశువిహార్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిథిలావస్థలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ ను తొలగించి వాటి స్థానంలో కొత్త క్వార్టర్లను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగానే అవసరమైనచోట 232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఇంకా ఎక్కడైనా ఇలాంటి స్థితిలో క్వార్టర్స్ ఉన్నట్లయితే గుర్తించి వాటిని స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డిని ఆదేశించారు. నల్గొండ జిల్లా డీఎస్పీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించినది అయినందున త్వరలోనే ఈ కార్యాలయాన్ని కూలగొట్టి దాని స్థానంలో కొత్తది మంజూరు చేయిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి డిఎస్పి కార్యాలయంతో పాటు, ఏ ఆర్ కానిస్టేబుల్ క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నందున వాటికి కూడా మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు పనిచేస్తారని, అలాంటివారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హింసను నిర్మూలించి, శాంతియుత వాతావరణం నెలకొల్పడంతో పాటు, సమాజంలో మత్తుమందుల నిర్మూలన కు పోలీసులు కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్లు మత్తుపదార్థాల నివారణకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐ జి ఇక్బాల్ , ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,దేవరకొండ ఏ సి పి మౌనిక, ఇతర పోలీసు అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్బీఐ బ్యాంకులో భారీ చోరీ..

## బ్యాంక్ కౌంటర్ నుండి ఏకంగా రూ.5 లక్షలు దొంగిలించిన బాలుడు

నిజామాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో జరిగిన రూ. 5 లక్షల నగదు చోరీ కేసు స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఓ బాలుడు వ్యవహరించిన తీరుతో పోలీసులు, ప్రజలు షాక్‌కు గురయ్యారు. అంతటి భారీ మొత్తాన్ని, అది కూడా పట్టపగలు ఓ చిన్న వయస్కుడు చాకచక్యంగా అపహరించడంతో సంఘటన గురించి హాట్ హాట్ చర్చలు జరుగుతున్నాయి. ఈ నెల 8వ తేదీన బ్యాంకు క్యాషియర్ తన కౌంటర్ నుంచి రూ.5 లక్షల నగదు మాయం అయిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా విచారణ ప్రారంభించారు.

మాస్టర్ మైండ్ బ్రెయిన్..

ఫుటేజీ పరిశీలించిన పోలీసులకు ఆశ్చర్యపోయే దృశ్యాలు కనిపించాయి. బ్యాంకులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా, ఓ బాలుడు నేరుగా క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లి, అక్కడ ఉన్న రూ.5 లక్షల నగదును అపహరించినట్లు స్పష్టమైంది. ఈ చోరీ వెనుక పెద్దల హస్తం ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. బాలుడికి మాయమాటలు చెప్పి పంపించి ఉంటారని , అతనిని ఓ సాధనంగా వాడి ఉంటారని అనుమానం వ్యక్తమవుతోంది. బాలుడికి సహకరించిన మిగిలిన వారిని గుర్తించేందుకు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా విచారణ ముమ్మరం చేశారు. పట్టణ సీఐ మాట్లాడుతూ.. ఇది చాలా ప్రణాళికాబద్ధంగా నిర్వహించిన




చోరీ. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. నిందితులను త్వరలోనే అరెస్ట్ చేసి చట్టం ముందు హాజరుపరిచేలా చర్యలు తీసుకుంటాం," అని తెలిపారు. పట్టపగలే బ్యాంకులో ఇలా భారీ నగదు చోరీకి పాల్పడడం, భద్రతపై అనేక ప్రశ్నలు నెలకొల్పుతోంది. చిన్న వయస్కుడే దొంగతనంలో ఇలా కీలక పాత్ర పోషించడంతో చిన్నారుల్ని ప్రలోభపెట్టి నేరాలు చేయిస్తున్న వారిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వాడి నేరస్తుల్ని పట్టుకోవడం పోలిసింగ్ వ్యవస్థకు సవాల్‌గా మారింది. బాలుడి వయసును దృష్టిలో ఉంచుకుని జువెనైల్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. మరి, అసలు చోరీకి మాస్టర్మైండ్ ఎవరో త్వరలో వెలుగులోకి రానుంది.

## ఆత్మ ఉన్నట్టా- లేనట్టా ఉంటే ఆత్మ నిధులతో రైతులను చైతన్య పరచండి

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13:(విజన్ ఆంధ్ర): ఆత్మ సంస్థ ఉన్నట్టా-లేనట్టా ఒకవేళ ఉంటే ఆత్మానిధులతో జిల్లా రైతులను వివిధ పంటలు వాటి సాగు పై రైతులను చైతన్య పరచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ )జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ భవన్ లో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆత్మ సంస్థ కార్యక్రమాలు చేపట్టడం లేదని వారన్నారు. ఈ సంస్థ ద్వారా రైతులను వివిధ పంటలు వాటి సాగు వివరాలు తెలిపేందుకుగాను ఇతర ప్రాంతాలకు శాస్త్రవేత్తలను తీసుకువెళ్లి వారిని చైతన్యపరిచే విధంగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి పంటలపై చైతన్య పరచాలన్నారు. కానీ వాటి కార్యక్రమాల ఊసే లేదని ఈ మధ్యకాలంలో కనబడడం లేదని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సంస్థకు తగిన నిధులు కేటాయించి ఆత్మను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు రైతుల పంటలకు తీవ్ర నష్టం జరిగిందని జిల్లా లో 48,128 ఎకరాల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తెగిన చెరువులు కుంటలను మరమ్మత్తులు చేయాలని, కూలిన ఇళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి మంచిప్ప 3.5 టిఎంసిల నిర్మాణంలో చేపట్టిన ప్రాజెక్టులో 21 ప్యాకేజ్ పనులు నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వం ఈ పథకానికి 1500 కోట్లు రూపాయలు విడుదల చేసి పనులను పూర్తి చేయాలి అన్నారు. 21 ప్యాకేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయకపోతే ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వాలు సబ్సిడీపై రైతులకు యంత్ర పరికరాలు ఇవ్వలేదని ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యంత్ర పరికరాలను ఇవ్వాలని ,ఎస్సీ ఎస్టీ రైతులకు 80% ఇతర చిన్న సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీపై వాటిని అందించాలని ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి ఉపాధ్యక్షులు ఎల్, పరువయ్య, బి.సాయిలు, సహాయ కార్యదర్శులు, బస్సీ ,శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు విఠల్, పోషన్న, తదితరులు పాల్గొన్నారు.

## జాంబవ భవన నిర్మాణానికి అందరూ కృషి చేయాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ): శాంభవ భవన నిర్మాణానికి అందరూ కృషి చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ అన్నారు. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య సమావేశానికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రాజు మాదిగ సభా అధ్యక్షత ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో జిల్లా,మండల కమిటీలు వేసుకొని జాంబవ భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన మహనీయుడు మందకృష్ణ మాదిగకు అందరూ రుణపడి ఉండాలని అన్నారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను అందరూ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపట్టి యాదగిరి మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బొడ్డు దయాకర్ మాదిగ, జాతీయ ప్రచార కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ, జాతీయ కమిటీ సభ్యులు ఎల్తూరి దిలీప్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ, జాన్ విల్సన్ రాష్ట్ర ట్రెజరర్ జాన్ విల్సన్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్ మాదిగ, ఆర్టీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మురళి మాదిగ, రాష్ట్ర నాయకులు పుల్ల శ్రీనివాస్ మాదిగ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు హర్షం రాజు మాదిగ, మునిగాల రవి, రాష్ట్ర నాయకులు ఓణపాకుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 15,16 స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్

నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర ): ఈనెల 15,16వ తేదీలలో స్పాట్ అడ్మిషన్స్ కోసం వచ్చే విద్యార్థినిలు వారి యొక్క ఇంటర్మీడియట్ ఒరిజినల్ %ఐజ, ూజ వీవఎశీ%, ఇంటర్మీడియట్ మెమో, కుల ధ్రువీకరణ పత్రము, స్టడీ సర్టిఫికెట్ ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు వాటితో పాటు అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు ఒక సెట్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మీరు ఏదైతే కోర్సులో జాయిన్ కాదలచుకున్నారో ఆ కోర్స్ యొక్క ఫీజు తెచ్చుకోగలరు. మొదటగా లోకల్ అభ్యర్థులకు సీటు అవకాశం లభించిన తర్వాత నాన్ లోకల్ అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించబడును.



ఈ స్పాట్ అడ్మిషన్లలో సీటు పొందిన విద్యార్థినులు స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ సౌకర్యము పొందలేరు. ఈ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల15 మరియు 16వ తేదీలలో ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు కలదు. అందరూ విద్యార్థినులు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు ఇదే ఆఖరి అవకాశం అని గమనించగలరని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరాజు మరియు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్ తెలిపారు. కావున అందరూ ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోగలరు.

## పారిశ్రామికంగా నిజామాబాద్ జిల్లా అభివృద్ధి

**త్వరలో నే ముంబై - నిజామాబాద్ మధ్య వందే భారత్ రైలు**
**ఘనంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకారోత్సవం**
**ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ధర్మపురి అరవింద్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13:(విజన్ ఆంధ్ర):శనివారం జరిగిన నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ధర్మపురి అరవింద్ హాజరై మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నానని పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజల కోరిక మేరకు వందే భారత్ రైలు త్వరలోనే ముంబై - నిజామాబాద్ వరకు పొడిగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ జిల్లాతో ఉన్న వ్యాపార, వాణిజ్య సంబంధాల నేపథ్యంలో కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా జిల్లాలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలొ వందే భారత్ రైలు మంజూరు చేయాలని ఇదివరకే రైల్వే మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్ లొ ఉందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే బైపాస్ నిర్మాణం జరుగుతుందని ఎంపీ స్పష్టం చేశారు. 2015 కాలంలో అదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల మధ్య రైల్వే లైన్ పై



ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ సొంత నిధులతో సంబంధిత రైల్వే లైన్ పూర్తి చేనున్నట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో అతిపెద్దదైన వ్యాపార వాణిజ్య రంగాలను ప్రోత్సహించేందుకుగాను కేంద్రంతో మాట్లాడి నిధులు తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రైల్వే బ్రిడ్జిల నిర్మాణంతోపాటు, కొత్త రైల్వే లైన్ ల నిర్మాణాలకు అప్పటి పాలకుల అవినీతి అక్రమాలకు కారణమని ఎంపీ అరవింద్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై తనవంతుగా ఒత్తిడి తెచ్చి, పార్టీలకు అతీతంగా వ్యాపారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులుగా రాజు, కార్యదర్శిగా శ్రీనివాసరావుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితతో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

## "మెపా" ఆధ్వర్యంలో మహార్యాలీ, జెండా ఆవిష్కరణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ అమలు చేయాలని,ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెప( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలో నిర్వహించిన మహా ర్యాలీ జండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా సాగింది. హనుమకొండ జవహర్ కాలనీలోని మెపా రాష్ట్ర కార్యాలయం నుంచి కాకతీయ యూనివర్సిటీ క్రాస్, నయీమ్ నగర్, పబ్లిక్ గార్డెన్, హనుమకొండ చౌరస్తా మీదుగా గుడిబండల్ వరకు నిర్వహించిన మహా ర్యాలీ అనంతరం మెప హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్ అధ్యక్షతన, ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ నిర్వహణ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పోరాడితే పోయేదేమీ లేదు అనే నినాదంతో ముదిరాజ్ హక్కులను సాధించుకునే వరకు పోరాడుతామని అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెపా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే తొలి జెండా గద్దె మరియు జండా ఆవిష్కరణ కార్యక్రమం హన్మకొండలోని గుడిబండల్ లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం మెప గౌరవ సలహాదారు పులి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతిలో వెనుకబడిన వారికి ప్రోత్సాహం అందించడమే మెపా లక్ష్యం అని అన్నారు. మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతి లోని ప్రతి కుటుంబంలో ఒక విద్యావంతుడు ఉండాలని అన్నారు. చదువుకోవడం ద్వారానే ఆర్థికంగా ఎదగ గలమని అన్నారు. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మహార్యాలీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ముదిరాజ్ బిడ్డలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమష్టి సహకారంతోనే కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్,రాష్ట్ర గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్,ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్,కూతురు రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, ఉపాధ్యక్షులు గోనెల విజేందర్,వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి పెండ్యాల కృష్ణ,హనుమకొండ జిల్లా యువజన అధ్యక్షులు గోనెల సాగర్, ఉపాధ్యక్షులు గోనెల దేవేందర్,పులి మహేష్ , మట్టపల్లి సాంబయ్య,బైరీ సోమన్న, పోలుదాసరి రాము,పులి మధుసూదన్,బోడ రంజిత్,గోనెల సూరన్న,శివ,కిరణ్ కుమార్, దయాకర్,వీరేష్,రవి,నరేష్, కుక్కల రాజు, సందీప్, రాజు,బాలబోయిన శ్రీనివాస్,సది ,నర్ర దయాకర్,నర్ర ప్రకాష్, ఇప్ప చుక్కయ్య,గోనెల శివ రాజు, గందేపల్లీ రాజేష్, మునిగల సదానందం,గొనెల వీరా ప్రసాద్, పెద్దమ్మల్ల రాకేష్, అల్లాడి శ్రీకాంత్, అంబటి పరమేష్,గోనెల రాజు, చెమ్మలా రాజేష్, కాటబోయిన సాహిత్, కాటబోయిన రోహిత్, తెట్టే రాజు, అంబటి కుమారస్వామి, పులి లక్ష్మి నారాయణ,గందేపల్లీ రవి, కాటబోయిన శ్రీనివాస్, కాటబోయిన రాజు, కాటబోయిన సునీత, కాటబోయిన అనురాధ ముదిరాజ్ లతో పాటు గుడిబండల్,ఏనుగుల గడ్డ ముదిరాజ్ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణలో అటవీశాఖ - పోలీస్ శాఖల సమన్వయ చర్యలు




ఖమ్మం సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ఖమ్మం జిల్లా, కొనిజర్ల సెక్షన్, తుమ్మలపల్లి సౌత్ బీట్‌లోని కంపార్ట్మెంట్ నం. 49లో ప్రభుత్వానికి చెందిన విలువైన అడవి భూములు మరియు కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు అక్రమ ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయనే సమాచారం అందింది. ఈ భూములు మాత్రమే కాదు, వాటిలో ఉన్న జీవ వైవిధ్యం, వన్యప్రాణులు మరియు భవిష్యత్ తరాలకు అవసరమైన ప్రకృతి సంపద కూడా తీవ్రమైన ముప్పును ఎదుర్కొన్నాయి.ఈ పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిఘటన, బెదిరింపులు ఎదురైనా, వాహనాన్ని ధైర్యంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఖమ్మం తరలించే సమయంలో కూడా ఎనిమిది నుండి పది మోటార్ సైకిళ్లపై వచ్చిన వ్యక్తులు సిబ్బందిని వెంబడించి, వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా, ఐక్యంగా స్పందించి వాహనాన్ని సురక్షితంగా ఖమ్మం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు. ఈ ఘటన అడవుల రక్షణ కోసం అటవీశాఖ సిబ్బంది చూపిన నిబద్ధత, ధైర్యసాహసం మరియు త్యాగంకు ప్రతీక. పోలీస్ శాఖ కూడా వెంటనే సహకరించి ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది. గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ల్యాండ్ మాఫియా మరియు అలవాటైన అక్రమ దందాలు చేసే శక్తులు అడవి భూములను ఆక్రమించడానికి, చెట్లను నరికివేయడానికి, మట్టిని తవ్వడానికి తరచూ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో అటవీశాఖ ఇప్పటికే అనేక వాహనాలను స్వాధీనం చేసి ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడింది. ప్రస్తుతం జిల్లాలో చాలా అడవి భూములు ఆక్రమణకు గురై ఉన్నాయని అధికారికంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో డ్రోన్ సర్వేలు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, పగలు-రాత్రి పహారా ఏర్పాటు చేయబడింది. భవిష్యత్ తరాలకు అవసరమైన అడవులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ల్యాండ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి పేర్కొంటూ – 'ప్రభుత్వానికి చెందిన కోట్ల విలువైన భూములు, వన్యప్రాణులు మరియు జీవవైవిధ్యం ప్రమాదంలో ఉన్నప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొని ఆస్తులను కాపాడారు. అడవుల రక్షణ కోసం ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయి" అన్నారు. ఈ సంఘటన ప్రభుత్వ ఆస్తులు, వనరులు మరియు వన్యప్రాణులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ఐక్యంగా చూపిన ధైర్యసాహసానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది.

# జోస్ ఆలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం

### ఎంపీ అర్వింద్ ధర్మపురి

### ఘనంగా మూడవ వార్షికోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13:(విజన్ ఆంధ్ర): సమాజంలో విద్య వైద్య రంగాలకు జోస్ ఆలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కొనియాడారు.శనివారం జోస్ ఆలుక్కాస్ లిజువెలరీ షోరూంలి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రాధాన్యతా రంగాలైన ఆసుపత్రులకు, పాఠశాలకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూరుస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం మూడో వార్షికోత్సవ పురస్కరించుకొని చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలవడం గర్వకారణం అన్నారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలకు సుమారు రూ.6 .96 లక్షల విలువగల కంప్యూటర్ లు, డిజిటల్ టీవీ, తాగునీటి శుద్ధి యంత్రం లాంటి మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు వెచ్చించడం హర్షణీయం అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. బంగారు, వజ్రాభరణాల వ్యాపారంలో నమ్మకమైన సంస్థగా ప్రఖ్యాతి గడించిన జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం వ్యాపారం లో అభివృద్ధి చెంది సమాజసేవలను విస్తరించాలని కోరారు. ప్రతి ఒక్కరు సంస్థ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజసేవలో వివిధ రంగాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రతి రూ. 75 వేల విలువగల బంగారు ఆభరణాలు కొనుగోలు పై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ పాఠశాలకు ఎంపీ చేతుల మీదుగా సి ఎస్ ఆర్ ఫండ్ చెక్కులను అందజేశారు.కేక్ కట్ చేసి మూడో వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దనిష్ , అసిస్టెంట్ మేనేజర్ సంజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, పి ఆర్ ఓ పిప్పెర నరేందర్, తదితర సిబ్బంది, ప్రతినిధులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ బండి శ్రీకాంత్ పై పీడి యాక్ట్ అమలు

**నిందితునికి కరీంనగర్ జైల్లో పీడి ఉత్తర్వులు అందజేత**

**హత్య, హత్యయత్నాలు, దోపిడీలు, బెదిరింపులు సహా 20 కేసుల్లో నిందితుడిగా బండి శ్రీకాంత్**

**జిల్లా ఎస్ పి అశోక్ కుమార్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండిఏతరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని ఎస్ పి అశోక్ కుమార్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తుని గా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు ,దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భం గా ఎస్ పి మాట్లాడుతూ.. సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను ఎస్ పి అభినందించారు.

# మేడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహం మాయం..!

## విగ్రహం మాయం వెనుక ఎవరి హస్తం..?

## ఎవరి ఆదేశాలపై విగ్రహం తొలగించబడింది..?





బోడుప్పల్,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) : మేడిపల్లి ప్రజల గుండెల్లో గౌరవస్థానం సంపాదించుకున్న తెలంగాణ తల్లి విగ్రహం ఆకస్మికంగా మాయం కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ విగ్రహం మాయం వెనుక ఎన్నో అనుమానాలు, అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహం మేడిపల్లిలో కనిపించకపోవడం ప్రజల్లో అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

విగ్రహం ఎక్కడికి మాయం అయ్యింది..?

కొన్ని సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసిన ఈ విగ్రహం అకస్మాత్తుగా అక్కడ కనిపించకపోవడంతో చర్చనీయాంశమైంది. అధికారులు లేదా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం మరింత సందేహాలకు కారణమవుతోంది.

కుట్రదారులు ఎవరు..?

స్థానిక రాజకీయ బలగాల మధ్య విభేదాలేనా..?ఎవరి ఆదేశాలపై విగ్రహం తొలగించబడింది..?

ప్రజల్లో చైతన్యాన్ని రగల్చే ఈ విగ్రహం ఉనికితో ఎవరికి అసౌకర్యం కలిగింది..?మున్సిపల్ అధికారులా? లేక రాజకీయ ఒత్తిడి వల్లనా..?

ప్రజల ఆగ్రహం...

పల్లె పల్లెలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి గౌరవిస్తుంటే, మేడిపల్లిలో విగ్రహం మాయం కావడం ఆగ్రహానికి గురిచేస్తోంది. "మన ఆత్మగౌరవానికి ప్రతీకను ఇలా తొలగించడమేంటి?" అంటూ యువత, సంఘాలు ప్రశ్నిస్తున్నారు.

# మాదిగలు ఉపాధి, రాజకీయ రంగాలలో ఎదగాలి

## ఎమ్మార్పీఎస్వ్యవస్థాపకలు ప్రధాన కార్యదర్శి దేవని సతీష్ మాదిగ



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): విద్యా, ఉద్యోగ రంగాలలో ఎస్సీ వర్గీకరణ చేసినందుకు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు రాష్ట్రంలో విద్య ఉపాధి కల్పించిన, రాజకీయ రంగాలలో మాదిగలను రేవంత్సర్కార్ ఆదుకోవాలనీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్ మాదిగ అన్నారు. సిద్దిపేటజిల్లా కేంద్రంలోఉద్యమం మాదిగల అభివృద్ధి కొరకు మాత్రమేపనిచేస్తుందన్నారు శనివారం సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రూప్ 1 బుడుగ జంగాల కార్పొరేషన్, గ్రూప్ 2 మాదిగ కార్పొరేషన్, గ్రూప్ 3 మాల కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల పదవులు, Sc వర్గీకరణ ప్రకారం నియమించాలన్నారు. Sc వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీకి మాదిగలు అండగా ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తీర్మానించారు. Sc రిజర్వేషన్ ను 15 శాతం రిజర్వేషన్ నుంచి 18 % వరకు పెంచాలనీ , Sc లోని 59 కులాల జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని ఇ సమావేశంలో తీర్మానం చేశారు.మాదిగలు ఉద్యమాలతొఇతరకులాలకు ఊడిగం చేయమని విజ్ఞప్తి చేశారు. మాదిగలు మాదిగల అభివృద్ధి కొరకే ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం దళితుల ను మోసం చేసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధికి నిధులు అత్యధికంగా కేటాయించి ఖర్చు చేయాలనీ, దళితుల ను అభివృద్ధి చేయాలనీ తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అలారం రత్నయ, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పెద్దమాతరి బాబు మాదిగ, బొందని రాజమల్లు మాదిగ, రోమాల బాబు, బాకురి అశోక్, ఎర్ర మహేందర్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# చిర్రవూరి జీవితం ఆదర్శనీయం

## నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం ఆర్ సి , సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య స్తూపం వద్ద 17వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య పాత్ర మరువలేనిది అని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టి బుదుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మినర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారు అని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్‌లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కింది అని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ ఛైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించిన ఘనత సిపిఎం పార్టీ ఛైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య కే దక్కుతుంది అని తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పార్టీని ఈ జిల్లాలో అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం అని తెలిపారు.ఒకసారి ప్రజా ప్రతినిధి అయితే కోట్ల రూపాయలు సంపాదించి ఈ సమాజంలో 35 సంవత్సరాలు ఛైర్మన్ గా వుండి నిజాయితీగా పని చేసిన చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని తెలిపారు. నగరంలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారు అని తెలిపారు. నేడు ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుంది అని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే త్రాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారు అని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుంది అని తెలిపారు. ఈరోజు ఖమ్మం అభివృద్ధి కి ఆనాటి పార్టీ పరిపాలనా ప్రధాన కారణం అని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, జబ్బర్, దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఖయ్యాం, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల నిర్మూలించడంలో ప్రభుత్వం విఫలం




ఖమ్మం,సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి.పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల కళాశాలలో చేరువ వరకు వెళ్లాయంటే యువత , విద్యార్థిలు పెద్ద ఎత్తున బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చు. వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవం. హైదరాబాద్ నగర శివారులోని చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువగల డ్రగ్స్ తయారీ కేంద్రం బయటపడడం విస్మయానికి గురిచేసింది. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాందీ వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రయత్నం చేస్తుంది. అందుకని రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలి. వాటి సరఫరా చేస్తున్న మూటలపై కఠిన చర్యలు తీసుకోవాలి. లక్షలు పెట్టి చదివి హోటలలో పనిచేసి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు కనీసమైన నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడం దుర్మార్గం. 40 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే ఉపాధి అవక పైగా గ్రూప్ – 1 పరీక్ష మళ్ళీ నిర్వహించాలని కోర్టు మొటికాయలు వేయడమంటే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నావనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. అందుకని ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యగాలు రాలేదని ఉపాధి లేదని యువకులు మానసిక క్షోభకు గురై డ్రగ్స్ గంజాయిలకు అలవాటుపడి అనేక అఘహిత్యలకు పాల్పడటం కూడా జరగొచ్చు. కావున ఉపాధి అవకాశాలు కల్పిస్తే డ్రగ్స్ గంజాయికి యువత దూరమై, ఉపాధి కోసం ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేస్తారు. యువత భవిష్యత్తుని పాడుచేస్తున్న డ్రగ్స్ గంజాయి నిర్మూలన చెయ్యాలి.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ – ఉపాధి అవకాశాలు కల్పించాలి.

లేని యడల ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్యర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికీ హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ సహాయ కార్యదర్శి జిక్కుల భరత్, రాపోలు కృష్ణ ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణ్ కృష్ణ నాయకులు గోడ్డెటి అశోక్ ఇస్లావత్ రమేష్ పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి :ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర) ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయడంలో కృషిచేసిన ఎమ్మెల్యే ను వివిధ గ్రామాల కు చెందిన ప్రజలు కలిసి సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం జైనథ్ మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి శాలువతో సత్కరించారు.

# జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూలులో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలెబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): గడిచిన కొన్ని సంవత్సరాలుగా స్కూళ్లకు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు కూడా సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించారు. సుమారు యాభై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న యాదగిరి శేఖర్ రావు హాజరై రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు . తీర్మానాలు : పాఠశాల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుంది. ఇందుమూలంగా బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు తెలియ జేయునది ఏమనగా మీ పిల్లల భవిష్యత్తుకు నీలు నీడలు కమ్ముకున్నాయి. కావున మీరు మీ జిల్లాలలో మరియు రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిన అధికారులు, మంత్రులు ప్రజా ప్రతినిధులు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. 2). పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉంది కావున ఈ నెల 18 తేదీ లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని చెప్పారు.

3) వృత్తి విద్యా కళాశాలలు మరియు జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు , ప్రస్తుత జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డా. పుల్లూరి సంపత్ రావు , లక్ష్మారెడ్డి గారు, శ్రీనివార్ రెడ్డి, కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాల స్కూళ్ళ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా యూరియా పంపిణీ, మండల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు,వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా సరఫరా పై జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయుటకు ఇప్పటికే వేసుకున్న ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి రైతు వేదికలు, ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో కచ్చితంగా ఉండాలని, రైతులకు వస్తున్న స్టాక్ వివరాలను తెలియపరచి వారిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలను సేకరించి వారికి యూరియాలు సరఫరా చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, టెంట్స్, చైర్స్ , సదుపాయాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, యూరియా పంపిణీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియా, వివిధ సామాజిక మాధ్యమాలలో యూరియా రాదేమో అని, కొన్నిచోట్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, అలాంటి అసత్య ప్రచారాలను మండల స్థాయి లలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే (18) మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, సహకార, సంఘాల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందనీ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. మండల స్థాయి యూరియా పంపిణీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించి పక్కాగా యూరియా పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాలతో పాటు అదనపు కొనుగోలు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా ఉన్నచోట అదనపు క్యూ లైన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది ద్వారా రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లాకు రావాల్సిన యూరియా కోట తోపాటు అదనపు యూరియా కోసం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారుల ద్వారా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యూరియా సరఫరా అయ్యే వాహనాల యొక్క వివరాలను పక్కాగా సమాచారం తెలుసుకొని నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు నిత్యం కేంద్రాలను తనిఖీ చేస్తూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, సహకార, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, గణేష్, కృష్ణవేణి,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు అజ్మీరా శ్రీనివాసరావు, విజయ్ చంద్ర, శ్రీనివాస్,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్‌ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి : కార్పొరేటర్ బన్నాల

## అనారోగ్య కారణం ముందుగానే తెలిస్తే, చికిత్స కు సులువు : కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్ ని లాంఛనంగా ప్రారంభించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు మరియు బ్లడ్ డొనేషన్ క్యాంపు కి మంచి స్పందన వచ్చిందని , వందలాది ప్రజలు ఈ క్యాంపు ని సద్వినియోగపరచుకుంటున్నారని, ఇంత మంచి స్పందన వస్తుందని అనుకోలేదని ఈ క్యాంపులో 1) కేర్ హాస్పిటల్ , 2) స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ , 3) క్లావ్ డెంటల్ హాస్పిటల్, 4) ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత మెడికల్ క్యాంపులు పేద ప్రజలు నివసించే చిల్కానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా అభినందనీయమని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ విజయ రమేష్ కి ట్రస్టీ పుష్పా రెడ్డి కి అదేవిధంగా మేనేజర్ రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇటువంటి మెగా క్యాంపులు చిల్కానగర్ డివిజన్లో రెండు నెలలకు ఒకసారి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది. చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించిన ప్రజలకి దీర్ఘకాలిక మరియు పెద్ద సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా వారి ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు కూడా చేస్తామని, కార్పొరేటర్ చెప్పిన విధంగా మూడు నెలలకు ఒకసారి చిల్కానగర్ ప్రాంతంలో మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేస్తానని చెబుతూ మరి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి గవర్నమెంట్ స్కూల్ ప్రిమిసెస్ ని మెడికల్ క్యాంపు కి ఉపయోగించుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పాస్టర్ అసోసియేషన్ పెద్దలు గోనె ఫిలిప్స్, సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి ,చేర్యాల శ్రీనివాస్, బలరాం, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,అబ్బు బాయ్, శ్యామ్, చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# జైలు సిబ్బంది క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యతతో దేశవ్యాప్త గుర్తింపు

## తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్



ఉప్పల్, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): జైలు సిబ్బంది క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యతతో దేశవ్యాప్త గుర్తింపు లభించిందని తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ అన్నారు. హైదరాబాద్ లోని ఆర్ బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో జరిగిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ - 2025లో 21 బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రం చాంపియన్‌గా నిలిచింది. పథకాలు సాధించిన క్రీడాకారులను శనివారం డాక్టర్ సౌమ్య మిశ్రా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ కరాటే మరియు క్రావ్ మాగా విభాగాల్లో 10 బంగారు పతకాలు సాధించడంతో వారిలో ఉన్న అసాధారణ నైపుణ్యం మరియు క్రమశిక్షణను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. కరాటేలో తెలంగాణ కటా మరియు కుమితి విభాగాలలో క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారని అన్నారు. వ్యక్తిగత కటా (పురుషులు) లో గంపల రత్నం డి.ఎస్.పి. చల్లపల్లి సెంట్రల్ జైలు బంగారు పతకం గెలుచుకున్నాడు. అలాగే టీం కటా లో కెప్టెన్ గా ధనావత్ మోహన్, హెడ్ వార్డర్, గంపల రత్నం, మరియు కాశీశ్వర బాబు, హెడ్ వార్డర్ సెంట్రల్ జైల్ హైదరాబాద్ , బంగారు పతకం సాధించారు. వ్యక్తిగత కుమితి విభాగంలో నేథి రాజేష్, వార్డర్, చర్లపల్లి సెంట్రల్ జైల్ (60 కిలోలకు తక్కువ), తరుణ్ పొట్టబతిని, వార్డర్, చల్లపల్లి సెంట్రల్ జైల్ (67-75 కిలోలు), కశీశ్వరబాబు (75-84 కిలోలు), మరియు మామిడి పరాశరన్, వార్డర్, జిల్లా జైల్, నల్గొండ (84 కిలోల పైగా) బంగారు పతకాలు గెలుచుకున్నారు, అలాగే కుర్మ రావు మెండా, వార్డర్, చర్లపల్లి సెంట్రల్ జైల్ (60-67 కిలోలు) కాంస్య పతకం సాధించాడు. మహిళల కుమితి విభాగంలో , జె. శ్రవంతి, హెడ్ వార్డర్, జిల్లా జైల్, కరీంనగర్ (50-60 కిలోలు) బంగారు పతకం గెలుచుకుంది. తెలంగాణ మహిళల టీం కుమితి విభాగంలోకోమలత డోలు, వార్డర్, జిల్లా జైల్ కరీంనగర్, జె. శ్రవంతి (కెప్టెన్), మరియు ఎం. కల్పన, వార్డర్, స్పెషల్ ప్రిజన్ ఫర్ఉమెన్, చంచల్ గూడ, హైదరాబాద్ పురుషుల టీమ్ కుమితి విభాగంలో కాంస్య పతకం సాధించారు. తెలంగాణ పురుషుల టీమ్‌కుర్మ రావు మెండా (కెప్టెన్), నేథి రాజేష్, కాశీశ్వర బాబు , మామిడి పరాశరన్,తరుణ్ పొట్టబతిని, గంపల రత్నం క్రావ్ మాగాలో, తెలంగాణ వ్యక్తిగత మరియు టీమ్ ఈవెంట్లలో బంగారు పతకాలను గెలుచుకొని అత్యున్నత ప్రదర్శన కనబరిచారు. క్రావ్ మాగా వ్యక్తిగత ఈవెంట్ బంగారు పతకాలు కాశీశ్వర బాబు (కెప్టెన్) ధనవత్ మోహన్, కుర్మ రావు మెండా గెలుచుకున్నారు. క్రావ్ మాగా టీమ్ ఈవెంట్ లో గంపల రత్నం (కెప్టెన్), నేథి రాజేష్, కాశీశ్వర బాబు , కుర్మ రావుమెండా, మామిడి పరాశరన్, మరియు దనవత్ మోహన్ బంగారు పతకం గెలుచుకున్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్, కరాటే కోచ్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి మార్గదర్శనంలో కరాటేల మరియు క్రావ్ మాగా లో వీరు మెడల్స్ సాధించారు. గెలుపొందిన కరాటే క్రీడాకారులను డా. సౌమ్య మిశ్రా అభినదించారు. వారి కృషి మరియు కఠిన శిక్షణ తెలంగాణకు మొత్తం చాంపియన్‌షిప్ సాధించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎన్. మురళి బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైలు శాఖ, డా. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైలు శాఖ, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్ మరియు ఎ. శ్రీధర్, సూపరింటెండెంట్ ఖమ్మం జిల్లా జైల్, , శీను నాయక్ డి.ఎస్.పి. పాల్గొన్నారు. ఈ మీట్లో తెలంగాణ రాష్ట్ర ప్రదర్శన అత్యున్నత క్రీడా నైపుణ్యం, జట్టు పద్ధతి, మరియు జైల్ సిబ్బంది ప్రొఫెషనల్ నైపుణ్యం మరియు క్రమశిక్షణకు దేశవ్యాప్తంగా ఒక ప్రమాణం ఏర్పాటు చేస్తుంది అని అన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా శ్రీకర్ గౌడ్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( విజన్ ఆంధ్ర) శనివారం గాంధీ భవన్ లో జరిగిన తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి ఖలీద్, కో ఇంచార్జిలు రోషిణి జైస్వాల్ , భవ్య ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా శ్రీకర్ గౌడ్ కి నియామక పత్రాన్ని అందించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు.అనంతరం శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. దీనికి నిదర్శనం ఎంపీ ఎలక్షన్ లో బి.ఆర్.ఎస్. పార్టీ కి గుండు సున్నా రావడం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను మెరుగు పరుచుకుంటేనే అనేక సంక్షేమ కార్య క్రమాలతో రైతు కు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళుతుందన్నారు. గత సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేకే ప్రజలు కాంగ్రెస్ కి అవకాశం ఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యావంతులైన యువత రేవంత్ సర్కార్ కి జై కొడుతూ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవుతున్నారన్నారు.కార్యక్రమంలో



రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాంతన్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ గౌడ్, బోథ్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు పోతారెడ్డి, ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు నావేద్ పాల్గొన్నారు

# సివిఆర్ భవన్ కు సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి

## ఆహ్వానించిన బండి వేణుగోపాల్ బృందం

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా కేంద్రంకి శనివారం వ్యక్తిగతపనిపై కుటుంబ సమేతంగా వారి కూతురు పెళ్లి సందడి లో భాగంగా పట్టు చీరలకు పట్టుకొమ్మయిన నారాయణపేట చీరల కొనుగోలు నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడైన తిరుపతిరెడ్డి నేరుగా సివిఆర్ భవన్ (జనతా గ్యారేజ్) కు వచ్చినప్పుడు శాలువాతో సన్మానించిన శివన్న సైన్యం సభ్యులైన బండి వేణుగోపాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,జిల్లా యువజన ఉపాధ్యక్షులు కురువ మనోజ్, బండి ఆనంద్,మసి పవన్, గడ్డం వినోద్,జాజాపూర్ కన్నయ్య,ఇతరతులు సాధారణంగా వారిని ఆహ్వానించారు. పట్టు చీరలను కళ్యాణి బసుదే, కోటకొండ వాసులతో కొనుగోలు చేశారు. మరికొన్నింటిని సివిఆర్ భవన్ కు తెప్పించుకుని సెలక్షన్ చేసుకోవడం జరిగింది.



# నారాయణ పేట జిల్లా ప్రాంగణంలో రాజి మార్గం ద్వారా 5581 కేసుల పరిష్కరణ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర): శనివారం జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా ప్రాంగణంలో 4 బెంచులను ఏర్పాటు చేసి,ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ నారాయణపేట బోయ శ్రీనివాసులు,లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్,జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ హాజరై శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ లో అన్ని కోర్టు పరిధిలో 5581కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు.జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి,నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 22,17,956/- ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే. కురుమన్న గౌడ్ ,కే. సత్యనగరాయణ గౌడ్,వినోద్ కుమార్, సురేంద్ర చారి న్యాయవాదులు, కక్షిదారులు,పోలీసులు పాల్గొన్నారు.

# ఎల్. ఐ.సి. ఎవోఐ డివిజన్ "కో - కన్వీనర్" గా ఆమందు రాజ్ కుమార్




జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : ఎల్. ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ డివిజన్ కో -కన్వీనర్ గా జగిత్యాలకు చెందిన ఆమందు రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. జగిత్యాల బ్రాంచ్ నుండి డివిజన్ కమిటి సభ్యులుగా రేగొండ లక్ష్మీ కాంతం, రౌతు నర్సయ్య లను కూడా ఎన్నుకున్నారు. శనివారం మంచిర్యాలలో ఎల్.ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కరీం నగర్ డివిజన్ స్థాయి మహా సభ జరిగింది. ఇట్టి మహా సభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ డివిజన్ స్థాయిలోని అన్ని బ్రాంచ్ లలో ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కమిటీలను ఎన్నుకునే బాధ్యతలను వీరికి అప్పగించారు. కాగా కరీంనగర్ డివిజన్ కన్వీనర్ మంచిర్యాల బ్రాంచ్ కు చెందిన గాదాసు శ్రీనివాస్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల జగిత్యాల బ్రాంచ్ ఎల్. ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ అవ్ ఇండియా కార్యవర్గం, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.
ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ వాదాన్ని జీర్ణించుకున్న వ్యక్తి బంగారు సాయిలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లుగానే విద్యార్థి దశ నుంచి పోరాట యోధుడిగా కరుడుగట్టిన అంబేద్కర్ వాదాన్ని తన నర నరాల్లో జీర్ణించుకున్న వ్యక్తి బంగారు సాయిలు అని రాష్ట్ర దళిత సేనా దళిత ఉద్యమకారులు జేవి రాజు అన్నారు. శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో అభినందన సభను ఏర్పాటు చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాతికపోయిన జోగిని మాతంగి పోతరాజుల దురాచారాలను రూపుమాపుటకు తన వంతు కృషి చేస్తున్నరని అన్నారు.అన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలు పెట్టించి గ్రామీణ యువతలో అంబేద్కర్ భావజాలాన్ని పుస్తకాల రూపంలో అందించారని, వారి చైతన్యం చేసే ప్రయత్నం చేస్తున్న బంగారు సాయిలని అన్నారు. ఈ ప్రాంతంలో అగ్ర కులాల ఆధిపత్య ధోరణి చాలా ఎక్కువ దళితులు బలహీన వర్గాల ప్రజలు వారి బానిసలుగా పనిచేసే వారు అన్నారు ఈ సమస్యల పైన పోరాటం చేస్తున్న కేవలం గుర్తించి అభ్యుదయ సోషల్ వర్కర్ ఆర్గనైజేషన్ సమస్త వారు బంగారు ఇంటర్నేషనల్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జేబీ రాజు,నిమ్మ నారాయణ, జాన్ వెస్లీ, రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మామిళ్ళ సాయి రెడ్డి, గంగారెడ్డి, బాబురావు, మధు, సుదర్శన్, కోనేరు సాయికుమార్, ఎడ్ల రాము, రాజేశ్వర్ మంజుల యాదవ్, దేవదాస్, పులి జైపాల్, ఆకుల పాపయ్య, మురళి, అమ్మదాస్, స్వామిదాస్, దండి వెంకట్ పాల్గొన్నారు.

# యూరియాపై అవసర రాద్ధాంతం వద్దు

**రైతులు విపక్షాల మాటలు నమ్మొద్దు**
**నెలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది**
**కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీసు లో మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర) యూరియాపై అవసర రాద్ధాంతం చేయొద్దని, రైతులు విపక్షాల మాటలు నమ్మి ఆందోళన చెందొద్దని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీసు లో ప్రజాసేవా భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో యూరియా కొరత లేదని, విపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. యూరియా కొరత ఒక్క తెలంగాణలోనే లేదని కేంద్ర ప్రభుత్వ అసమర్దత వల్ల దాదాపు 18 రాష్ట్రాల్లో రైతులు యూరియా కోసం కష్టాలు పడాల్సి వస్తోందని ఆయన అన్నారు. తాజాగా తెలంగాణకు 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ఎనిమిది రోజుల్లో మరో 27వేల మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు. దీంతో రైతులు యూరియా కోసం తిప్పలు పడే అవస్థ ఉండదన్నారు. కలెక్టరేట్ భవనం కూలిన ఘటనను బీఆర్ఎస్ రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధిని పూర్తిగా నాశనం చేసిందే ఆ పార్టీ అన్నారు. కమీషన్ల కోసం బిల్లులు ఆపడం వల్లే నూతన కలెక్టరేట్ పూర్తి కాలేదనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గుత్తేదారుకు 12 కోట్ల బిల్లుల చెల్లింపు పూర్తయిందన్నారు. భవనం కూలిన ఘటనపై మంత్రి జూపల్లి సమీక్షలో ఆరా తీసి..నూతన భవనం గురించి వాకబు చేశారని, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని హితవు పలికారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన సాగిస్తున్న ప్రభుత్వం పై బీఆర్ ఎస్ బీజేపీ కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లను బీజేపీ తమవిగా చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. కేవలం స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసర విమర్శలు చేస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ బాదం గంగన్న, మునిగెల నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి,ఎండి రఫీక్, ఎమ్ ఏ షకీల్, అశోక్, రామ్ రెడ్డి, దేరా కృష్ణారెడ్డి ,దొగ్గలి రాజేశ్వర్, ఖిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎంజే ఆధ్వర్యంలో అతిపెద్ద బ్రైడల్, హాఫ్ సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : ప్రపంచంలోనే అతిపెద్ద బ్రైడల్, హాఫ్, సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో నగరంలోని తాజ్ కృష్ణలో శనివారం ప్రముఖ నటి, యాంకర్ ఉదయభాను చేతులమీదుగా ప్రారంభించినట్లు పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కంకారియా, ఎండీ దినేష్ కంకారియాలు ఒక ప్రకటనలో తెలిపారు. సమకాలీన వజ్రాలు, విభిన్న రంగుల రత్నాలు(జెమ్‌స్టోన్స్), సాంప్రదాయ పోల్కిలతో పాటు టెంపుల్ జ్యువెల్లరీ కళాఖండాలు, ఆకర్షణీయమైన జాదువా, కుందన్ సెట్‌లలో 20 వేలకు పైగా సరికొత్త డిజైన్‌లను వధువుల కోసం, హాఫ్, సారీ వేడుకలు, ఫ్యామిలీ ఫంక్షన్లు, రోజువారీ దుస్తులు కోసం ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 15 వరకు ఉంటుందన్నారు.

# నకిలీ షూరిటీ లను ఉపయోగించిన...

## 17 మంది పై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**నకిలీ డాక్యుమెంట్లతో కోర్టును సైతం మోసం చేసిన నిందితులు.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం లోని కోత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గీరవేని రాహుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదిలాబాద్ %××% టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 498/2025, U/Sec 318(4), 335, 337, 338, 336(2), 340, 257 తీ/ష 3(5) దీచీూ% కింద కేసు నమోదు చేయబడింది.ఫిర్యాదు వివరాల ప్రకారం అభిలాష్ రెడ్డి (కారోబార్), సయ్యద్ ఇర్ఫాన్ (బ్రోకర్) అనే వ్యక్తులు పంచాయతీ కార్యదర్శి సంతకాలను నకిలీగా సృష్టించి, నకిలీ గృహ విలువ పత్రాలు, పన్ను రసీదులు తయారు చేసి కోర్టులో నేరస్తులకు బెయిల్ కోసం, కోర్టు నుండి జప్తు చేయబడిన ప్రాపర్టీల రిలీజ్ కోసం స్యూరిటీ పత్రాలుగా సమర్పించినట్లు తేలింది. ఈ చర్యలో గంటి సత్తెన్న, మద్దెల అశోక్ ల పేర్లను ఉపయోగించి న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ సంఘటనపై శనివారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసు ముఖ్య అధికారి అఖిల్ మహాజన్ స్పందిస్తూ ప్రభుత్వ పత్రాలను నకిలీ చేయడం, కోర్టును తప్పుదారి పట్టించే చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ పత్రాలను నకిలీ చేసే వారు, వాటిని ఉపయోగించి న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే వారు ఎవరైనా కఠినమైన శిక్షలకు గురవుతారని స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి నకిలీ పనులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు నందు బ్రోకరు, కారోబార్ ఇద్దరు కలిసి వారి లబ్ధి స్వలాభం కై నకిలీ షూరిటీ పత్రాలను పంచాయతీ సెక్రటరీ పేరుపై తీసుకొని వాటిని ఉపయోగించి కోర్టు నందు నిందితులకు షూరిటీలుగా ఇచ్చి, కోర్టు ఉత్తర్వుల ద్వారా జైలు నుండి బయటకు రావడం లాంటి చర్యలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కోర్ట్ నందు పంచాయతీ సెక్రెటరీ ధ్రువీకరించినట్టుగా ఉండేటువంటి నకిలీ ఆస్తి పత్రాలను షూరిటీలుగా చూపిస్తూ, వాహనాలను సెల్ఫోన్లను కొన్ని ప్రాపర్టీలను రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులకు సూచనలు ఏమనగా తెలియని వారికి, పెద్ద పెద్ద నేరాలు చేసే వారికి, బ్రోకర్ల ద్వారా వచ్చే వారికి షూరిటీలు ఇచ్చి మోసపోకుండా ఉండాలని, మీరూ షరూటి ఇచిన నిందితులు పారిపోయినట్లయితే మీనుండి డబ్బులను, ఆస్తిపత్రాలను జప్తు చేయబడుతుందని, కట్టని యెడల ఆస్తుల స్వాధీనం లేదా చట్ట పరమైన చర్యలు ఉంటాయి. సూచనలు ఇచ్చారు. ఈ ఘటన నందు నకిలీ షూరిటీల ద్వారా లబ్ధి పొందిన నిందితులపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర): మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్ విలేజ్ లోని పెద్ద కుడి చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులలో భాగంగా రూ. 1 కోటి 93 లక్షల రూపాయల అంచనావ్యయం తో చెరువులో మురుగు నీరు కలవ కుండా చేపడుతున్న మురుగు నీటి మల్లింపు కాలువ నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ మాట్లాడుతూ' మక్త' మహబూబ్ పెట్ విలేజ్‌లోని పెద్దకుడి చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని, చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రైనేజి వ్యవస్థ మల్లింపు కాల్వ నిర్మాణం పనులను వేగం పెంచాలని,పనులు నాణ్యత ప్రమాణాల తో చేపెట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ,చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, మురుగు నీటి మల్లింపు కాల్వ ద్వారా చెరువులో కలుషిత నీరు కలవకుండా సస్యశ్యామలం గా ,చక్కటి ఆహ్లాదకరం గా చెరువు ను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామని , తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం పెంపు

**సీఎంను కలిసి ధన్యవాదములు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యే డా. చిట్టెం.పర్ణిక రెడ్డి కాంగ్రెస్ నేత కుంభం.శివకుమార్ రెడ్డిలు**



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర): నారాయణపేట మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎకరాకు రూ 20 లక్షల నష్టపరిహారం అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిలు శనివారం ముఖ్యమంత్రి నివాసంలో వారిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల ఆవేదనను అర్థం చేసుకొని వారికి న్యాయం జరిగేలా నష్టపరిహారాన్ని పెంచుతూ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల నారాయణపేట కొడంగల్ మక్తల్ ప్రాంతాల రైతులకు ఎంతో మేలు చేకూర్చారని వారు అభిప్రాయపడ్డారు. త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం డబ్బులు అందజేయడంలో ఎలాంటి ఆటంకం లేకుండా ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటుందన్నారు. మన జిల్లా ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి గా ఉండడం వల్లనే ఈ ప్రాంత రైతులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకొంటున్నారన్నారు. ఎందరో రైతుల త్యాగం వలననే ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుందని, అందుకే వారికి సరైన రీతిలో గౌరవప్రదమైన నష్టపరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం చారిత్రకమైన నిర్ణయమని పేర్కొన్నారు. నారాయణపేట కొడంగల్ మక్తల్ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి కావడం వలన ఈ ప్రాంతం వ్యవసాయం రంగంలో ఎంతో అభివృద్ధి జరిగి వెనుక బడిన ఈ ప్రాంతం సస్య శ్యామలంగా మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లా ప్రజలు,రైతుల తరఫున ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# తహసీల్దార్ పై చర్య తీసుకోవాలి

**ఇష్టానుసారం గా భూముల పట్టాలు మారుస్తున్నారు**
**న్యాయవాదిని నాకు ఇలా జరుగుతే సామాన్యుల పరిస్థితి ఏంది**
**కేశంపేట మండలం వేము లనర్వ గ్రామంలో సర్వే నెంబరు 364,365 టైటిల్ విషయంలో వివాదం**
**మీడియా ముందుకు గోడు వెల్లబోసిన న్యాయవాది జీఆర్ పండిత్**



రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్13(విజన్ ఆంధ్ర): కేశంపేట మండల తహసిల్దార్ ఇష్టానుసారంగా వ్యవహరించి ఇష్టం వచ్చినట్లు భూముల పట్టాదారులను మారుస్తున్నాడని న్యాయవాది జి ఆర్ పండిత్ ఆరోపించారు. శుక్రవారం షాద్నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలోని సర్వే నెంబర్ 364, 365 లలో ఉన్న తమ భూమి టైటిల్ వివాదంలో ఉండగానే తాసిల్దార్ పట్టదారుల పేర్లను మార్పిడి చేయించారని ఆరోపించారు. గతంలో పట్టాదారు వారసులపై జారీ అయిన పట్టా పాసు పుస్తకాలు, లీగల్ గా ఉన్న రికార్డ్, లింకులను మరుగున పెట్టి ఒకే ఒక్క రోజులో ఇతరులకు ఆన్లైన్ చేసి పాసు పుస్తకం లేకుండానే రిజిస్ట్రేషన్ చేసి పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో రామ శర్మ, వెంకట్ శర్మ పేర్ల మీద సక్సెషన్ చేసింది కూడా ఇదే తహసీల్దారనీ, అలాంటప్పుడు అప్పుడు సరైన విచారణ చేయలేదా అని ప్రశ్నించారు. మోకురాల రామయ్య/రామ శాస్త్రి/రామ శర్మ అనే వ్యక్తికి చెందిన భూమి ఆయన కుమారులు వెంకటేష్ శర్మ,రాజేష్ శర్మ పై సక్సెషన్ చేసుకున్నారు. ఈ సర్టిఫికెట్ జారీ కావడంతోనే ధరణి, ఆన్లైన్ లో నమోదు చేసి పాసు బుక్కులు పట్ట పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. మోకూరల రామ శాస్త్రికి ఉన్నది ఒకే భార్య..ఆయన భార్యనంటూ చెప్పుకుని ఓ ఆర్సీ కి దరఖాస్తు చేసుకున్నా విటోభా అనే మహిళ కోర్ట్, కలెక్టర్, ఆర్డీఓ,తహశీల్దార్ అందరినీ మోసం చేసి డబ్బులు ఇచ్చి అక్రమ దారిలో రికార్డ్ లోకి ఎక్కారనీ, దానికి సహకరించిన వారిని వదిలిపెట్టొద్దనీ, వారి పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని న్యాయవాది పండిత్ కోరారు. భూమి కొన్నప్పుడు అన్ని చూసుకునే రామ శాస్త్రి కుమారుల పై పట్టా పాసు పుస్తకం ఆన్లైన్ లీగల్ ఉన్నాయని కొని మళ్లీ స్వరాజ్యలక్ష్మి , ప్రకాష్ గౌడ్ అనే వారికి విక్రయించమని అన్నారు. ఓఆర్సీ విషయం లో హైకోర్ట్ రిట్ పిటిషన్ వేసి కోర్టు కలెక్టర్ కు డైరెక్షన్ ఇచ్చారనీ దాంట్లో ఆర్డీఓ,తహసీల్దార్ కూడ పార్టీలుగా ఉన్నారు. అది కలెక్టర్ పరిధిలో ఉండగానే తహసిల్దార్ ఇలా వ్యవహరించడం మంచింది కాదన్నారు. విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడ్డ తాసిల్దార్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారులను ఆర్థికంగా ఆదుకోవాలి


## - వనపర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు మోహనాచారి



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, వనపర్తి స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు గన్నోజు మోహనా చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని, స్వర్ణకారుల చేతుల్లో పనిలేకుండా పోయిందన్నారు. ఇదిలా ఉంటే కార్పొరేట్ కంపెనీల పోటీకి స్థానిక స్వర్ణకారులకు,పని లేకుండా, జీవనం కష్టతర అయిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అభరణాల తయారీ,అమ్మకాల వల్ల స్థానిక స్వర్ణకారులకు పని లేకుండా పోయి, చాలా మంది కూలి పనులకు వెళ్తున్నారని. కొందరు స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. స్వర్ణకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వనపర్తి పట్టణంలో వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించాలని కోరారు.

# 18 సంవత్సరాల పైబడిన వారికి బిఎంఐ టెస్ట్ ద్వారా బోన్ డెన్సిటీ రిపోర్ట్

## హెల్తీ డైట్ తోనే సంపూర్ణ ఆరోగ్యం డాక్టర్ ఐశ్వర్య సూచన



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): దేవరకొండ నియోజకవర్గంలో నిర్వహించిన హెల్తీ క్యాంపులో ప్రతి ఒక్కరూ రోజు కాల్షియంతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఎముకల్లో దృఢత్వం పెరుగుతుందని, హెల్తీ డైట్ పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని హైదరాబాద్ ఎఎస్ జి హెల్త్ కేర్ డాక్టర్ ఐశ్వర్య అన్నారు. శనివారం దేవరకొండ మండలం గన్యానాయక్ తండా లో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మరియు యశోద హాస్పిటల్ మలక్పేట హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కిషన్ నాయక్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో తోటి వైద్య బృందంతో కలిసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు చేశారు. 18 సంవత్సరాల పైబడిన వారికి బిఎంఐ పరీక్షలు నిర్వహించి ఎముకల దృఢత్వాన్ని సూచించే బోన్ డెన్సిటీ రిపోర్టు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎముకల దృఢత్వం కోసం రోజులో కనీసం 8 నుండి 10 గ్లాసుల వరకు నీటిని త్రాగాలని, ఎముకల దృఢత్వం కోసం వాకింగ్, రన్నింగ్, జాగింగ్ లతోపాటు వెయిట్ లిఫ్టింగ్ లాంటి ఎక్సర్సైజులు చేయాలని చూపించారు. కాల్షియం అధికంగా ఉండే చేపలు, చికెన్, నట్స్, పాలు, కూరగాయలు, గుడ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకల్లో దృఢత్వం పెంచవచ్చని తెలిపారు. క్యాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాల్సిన మోతాదు విషయాల గురుంచి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ద్వారా రూపొందించిన డైటరీ సప్లిమెంట్ ఫ్యాక్ట్ షీట్ ను ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎముకల్లో బలహీనత కలిగిన వారు వైద్యులను సంప్రదించి వైద్యుల సలహాలు, సూచనలు మేరకు హెల్తీ డైట్ పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని ఆర్థోపెడిక్ డాక్టర్ ఐశ్వర్య వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు, యశోద హాస్పిటల్ మలక్పేట్ హైదరాబాద్ వైద్య బృందం స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం వనపర్తి మండలం, పెద్దగూడెంలోని మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ప్రిన్సిపాల్ మరియు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వంట గది, నిల్వ గది పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిని, నిల్వ గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వంట చేసేవారు వంటకు ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని వంటలు ప్రారంభించాలన్నారు. వంట సిబ్బందికి వైడల్ పరీక్షలు చేయించారా లేదా అని విచారించారు. కూరగాయలు, వంట నూనె నాణ్యత, బియ్యం సన్న రకమా కాదా అని స్వయంగా పరిశీలించారు. తాగునీటి సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. డి.సి.ఓ శ్రీవేణి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఫుడ్ సూపర్వైజర్ స్టెల్లా తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యా రంగంలో నల్లబోతుల సురేష్ కు ప్రతిష్టాత్మక పురస్కారం




హైదరాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : ఇండియా బిజినెస్ ఎక్సి లెన్స్ అవార్డ్స్–25లో ఎక్సి లెన్స్ ఇన్ ఎడ్యుకేషనల్ ఇన్నోవేషన్' విభాగంలో అవార్డును మాజీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, మాజీ కర్ణాటక లోకాయుక్త న్యాయమూర్తి ఎన్.సంతోష్ హెగ్డే చేతుల మీదుగా అందుకున్నట్లు స్కాలర్స్ ఛాంబర్, మణికొండ హైదరాబాద్ వ్యవస్థాపకులు నల్లబోతుల సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డు ప్రదానోత్సవం ప్రగతి మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బెంగళూరు నగరంలోని హైదే పార్క్ ఓర్చర్డ్స్ లో అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం తనకు ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో లభించిన విలువైన విద్య, ఆచార్యుల మార్గదర్శకత అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా వినూత్నతలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మహిళల్లో మనోధైర్యం నింపడమే షీ టీమ్ ధ్యేయం
## మంచిర్యాల డిసిపి భాస్కర్

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర): మహిళల రక్షణ, వారిలో మనో ధైర్యం నింపడమే మా ప్రధాన ధ్యేయమని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ అన్నారు.స్థానిక డీసీపీ కార్యాలయంలో శనివారం షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసాసెంటర్ సిబ్బందితో సమీక్ష సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ షీ టీమ్స్ కి అందిన ఫిర్యాదులలో మంచిర్యాల జోన్ షి టీం కి మొత్తం అందిన ఫిర్యాదులు 114 వాటిలో క్రిమినల్ కేసులు–18, పెట్టి కేసులు–07 మరియు 89 కౌన్సెలింగ్ మరియు వార్నింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. మంచిర్యాల జోన్ పరిదిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 81 మంది పోకిరీలను షీ టీమ్స్ పట్టుకోవడం జరిగిందని తెలిపారు.బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని సూచించారు. జిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ ప్రతీరోజు సందర్శించాలని సూచించారు. ఈవ్ టీజర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు.స్కూళ్లు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మహిళా యువతలో ఉండే హాస్టల్స్ మరియు ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు.భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు



అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలన్నారు.పిల్లల పోర్న్ వీడియోలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, డౌన్‌లోడ్ చేయకూడదని, దీనిని ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద నేరంగా పరిగణిస్తారన్నారు. పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని ఈ సెక్షన్ చెబుతోందన్నారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరమన్నారు. ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా.. లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశం ఉందన్నారు. చిన్నారులకు సంబంధించి పోర్న్, రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉందని,ఇది డార్క్, డీప్ వెబ్ తోపాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుందని సూచించారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలే తప్ప, అధైర్య పడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి, ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని, రామగుండం షి టీం వాట్సాప్ నెంబర్ 6303923700 ద్వారా లేదా మంచిర్యాల షి టీం 8712659385 నెంబర్ లేదా 100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి మహిళా ఎస్సై ఉషారాణి , హైమ, భరోసా సెంటర్ సిబ్బంది మరియు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పండుగను ఐక్యతతో జరుపుకుందం
## హిందూ ఉత్సవ సమితి సభ్యులు



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర): హిందూ పండుగలకు మరింత శోభ వచ్చేల ఐక్యత తో కలిసి జరుపుకుందామని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు వైద్యులు చుంచు రాజ్ కిరణ్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్ కాన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో అన్ని వినాయక మండపాల నిర్వాహకులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొవాడం అభినందనీయమన్నారు. హిందువుగా కనబడాలంటే ప్రతి ఒక్కరూ నుదుట సింధూరం ధరించాలన్నారు. వినాయక నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుతంగా జరుపుకున్నామని తెలిపారు. ఐక్యత తో ఉంటే ఏదైనా సాధించవచ్చామని నిరూపించామన్నారు. ఈ ఏడాది నిర్వాహకులు ఎవ్వరూ కూడా మద్యం సేవించలేదన్నారు. సుమారు 3 వందల వినాయక విగ్రహాలను తెల్లవారుజామున వరకు నిమజ్జనం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.బహుమతి ప్రదానం అందరికీ ఉంటుందని,కాని కొన్ని మాత్రం వారి మండపాల అలంకరణ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. రాబోయే బతుకమ్మ పండుగ లో 9 రోజులు ఆయా వార్డుల్లో మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతారో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక అన్ని వినాయక గణేష్ మండలి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తు,శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ముఖ్యంగా నిమజ్జనం కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ణకంటి రవీందర్,గోనె శ్యామ్ సుందర్ రావు, జూపాక సుధీర్,బోయిని హరికృష్ణ, కృష్ణ,అంజని పుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య అభ్యున్నతే లక్ష్యంగా కృషి
## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత



జగిత్యాల జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : ఆర్యవైశ్యుల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత అన్నారు. శనివారం మల్యాల ఎక్స్ రోడ్డులోని ఫంక్షన్ హాల్ లో శ్రీ వాసవి ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్ పబ్బ శ్రీనివాస్ ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యాయ ఉత్సవ్ 2025 పేరిట సుమారు 250 మంది ఆర్యవైశ్య ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాల్వ సుజాత ముందుగా వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి, సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్య కార్పోరేషన్కు రూ.25 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరముందన్నారు. సేవా భావంతో వాసవి ట్రస్ట్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. మునుముందు మరిన్ని సమాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ వ్యవస్థాపకుడు పబ్బ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, మాజీ అధ్యక్షుడు కొత్త సురేశ్, జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఆర్టీఏ సభ్యుడు కంటాల శ్రీనివాస్, మెట్పల్లి, జగిత్యాల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు, వూటూరి నవీన్, పల్లెర్ల రాజు, నూనె శ్రీనివాస్, దువ్వ రాజు, గుండ శ్రీకాంత్, కాసం రాజశేఖర్, కొత్త సునీల్, నూనె శ్రీనివాస్,గుండా కార్తిక్, చెట్ల పవన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దువ్వ లావణ్య రాజు, అవోపా జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్, వేములవాడ ఆర్యవైశ్య సత్రం చైర్మన్ బుస్స శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. జగిత్యాల ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల , గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు.హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పేర్కొన్నారు. దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి శ్రీలత అన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు. జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి కోరారు. జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో ఈరోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 59 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ స్వరూప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దు
## సీపీని కలిసి ఎంపీ అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్ సెప్టెంబర్13:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలో శనివారం శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో లా అండ్ ఆర్డర్ బాగాలేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. జిల్లాలో ఇటీవల ఐసిస్ సంబంధాలు కలిగిన యువకుడి అరెస్టు, నవీపేట్ లో నిమజ్జనం సందర్భంగా యువకుడి పై కేసు నమోదు అరెస్టు విషయంలో ఎంపీ అరవింద్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిశారు. అనంతరం మీడియా సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ తప్పు చేసిన వారి విషయంలో మత ప్రస్తావన విషయం ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాలతో సమాజంలో చీలికలు వస్తున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో పీఎఫ్ ఐ, ఐ సి స్ ఉగ్రవాదుల శిక్షణ తరగతులు కనిపించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ విషయంలో హిందువులు ముస్లింలు అన్న విషయంలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆరోపించారు. నవీపేట్ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం రోజు ఒక యువకుడు శోభాయాత్ర సందర్భంగా తీసిన ఫోటో విషయంలో పోలీసులు కేసు నమోదు చేసి ఆగమేగాల మీద అరెస్టు చేశారన్నారు. ఇదే విషయంలో స్థానిక మైనార్టీలు కొందరు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా ర్యాలీ నిర్వహించి ఆందోళన చేసిన అలాంటివారిపై కేసులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల పండుగలు ఉత్సవాల విషయంలో ఆంక్షలు లేదా ఒత్తిళ్లు ఎక్కువగా అయ్యాయని అన్నారు. హిందూ ముస్లింల విషయంలో గంగ జామున



తెహజీబ్ అంటూ ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు హిందువుల విషయంలో గంగ జమున ఎందుకపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇటీవల జిల్లాలో ఐసిస్ ఉగ్రవాదుల ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా లవ్ జిహాద్ కోసం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్వాడి గో బ్యాక్ అంటున్నారని మరి ఇక్కడ ఉన్న టర్కీ, బంగ్లాదేశ్, మయన్మార్ వాసులను వెళ్లగొడదమని ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దని ఎంపీ అరవింద్ అన్నారు. జిల్లా లో ఉగ్రవాద చర్యలు అరికట్టాలని సీపీ సాయి చైతన్యను కోరమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సమాజానికి ముప్పు ఏర్పడిందన్నారు.

# సుమధుర గానాలతో అలరించిన "హిందుస్తానీ ఫిల్మోమ్ కే అమర్ గీత్"




హైదరాబాద్ సెప్టెంబర్ 2025 ( ఆకెళ్ళ విశ్వనాధ్) : ప్రముఖ సాంస్కృతిక సంస్థ సింపెక్స్ కల్చరల్ స్టూడియో ఆధ్వర్యంలో సీజన్ 12 "హిందుస్తానీ ఫిల్మోమ్ కే అమర్ గీత్" కార్యక్రమం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. తెలంగాణ ప్రభుత్వం భాషా సంస్కృతి శాఖ సౌజన్యంతో ప్రముఖ ఆర్గనైజర్, గాయకుడు చంద్రం నేతృత్వంలో శుక్రవారంనాడు రవీంద్రభారతిలో కాన్ఫరెన్స్ హాల్, మొదటి అంతస్తులో నిర్వహించిన ఈ స్పీరిట్యువెల్ మెలోడీస్ ఫరెవర్ సినీ పాటల సంగీత విభావరిలో ప్రఖ్యాత గాయకుడు మృత్యుంజయ్ ఎంతో సుమధురంగా, సుస్రావ్యంగా, అద్భుతంగా పాటలను పాడి అందరి మనస్సులను ఆకట్టుకున్నాడు. పాటలపల్లకిలో సంగీత ప్రియులను, ప్రేక్షకులను విహరింప చేశాడు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక తిథిగా ఐసిఎఫ్ఎఐ విశ్వవిద్యాలయం, రాయ్‌పూర్ వైస్ ఛాన్సలర్ ఐసిపిఎఎల్, డాక్టర్ నర్సింగ్ రావు, గౌరవ అతిథులుగా ప్రభాత్ కుమార్ గుప్తా ప్రిన్సిపల్ కమిషనర్ ఐఆర్ఎస్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, హైదరాబాద్, అలాగే ఎం.ఎ. సిద్ధిఖీ చైర్మన్ ఎఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాజీ సభ్యుడు, ఎ.పి. మైనారిటీస్ కమిషన్ హాజరై గాయకులను ప్రశంశించి, సన్మానించి అభినందించారు. ఈ హిందుస్తానీ ఫిల్మోమ్ కే అమర్ గీత్ కార్యక్రమానికి ప్రోగ్రామ్ కార్యక్రమంలో గాయనీ గాయకులు రాకేష్, జబ్రార్ సిద్ధిఖీ, కియరా పాలడుగు, షౌకత్ అలీ, జ్యోతి, ప్రేమ్ సహాని, శంపా దత్తా మెలోడీ పాటలు మధురంగా పాడి ప్రేక్షకులను అలరించారు. ప్రోగ్రామ్ ఇంచార్జ్ గా జమీర్ వ్యవహరించగా కార్యక్రమానికి యాంకరింగ్ గాయకుడు ఫిరోజ్ ఖాన్ నిర్వహించారు.

# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం
## - సేవాపక్షం రాష్ట్ర కో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి

వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర ప్రతినిధి) రాష్ట్రంలో అన్నదాతలు యూరియా అందిచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి లో విఫలం చెందిందని సేవ పక్షం రాష్ట్ర కో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షం 2025 పేరిట చేపట్టబోయే కార్యక్రమాలపై శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన సేవాపక్షం–2025 వనపర్తి జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన సేవాపక్షం రాష్ట్ర కో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 12 ఏళ్లుగా భారత ప్రధాన మంత్రిగా సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా దేశ సేవలో నిమగ్నమై ఉన్న నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు సేవాపక్షం 2025 సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు వారి వారి అవసరాలను బట్టి యూరియా అందిస్తుందని కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వానికి అధికారులకు సమన్వయం కొరవడి అన్నదాతలను సింగిల్ విండో కార్యాలయాలకు పరిమితం చేశారని ఇది కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర దినోత్సవం రోజు ఎర్రకోట నుండి దేశ ప్రజలకు జీఎస్టీ తగ్గింపు బహుమానంగా ఇస్తావని ప్రకటించి నాలుగు స్లాబులను రెండు స్లాబులుగా చేసి రైతులు మహిళలు వ్యాపార వర్గాలు నిర్మాణ రంగానికి ఆటోమొబైల్ రంగానికి జీఎస్టీ తగ్గింపుతో ఆదాయం పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తుందని దుయ్యబట్టారు. అనంతరం ఈ నెల 17 నుండి నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి సేవపక్షం రాష్ట్ర కో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి బి శ్రీశైలం స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 9180 కేసులు పరిష్కారమయ్యాయి
## జిల్లా న్యాయ సేవధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత





వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి టౌన్ లో మరియు ఆత్మకూరు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో సివిల్ కేసులు 26, క్రిమినల్ కేసులు 2624, ప్రీ లిటిగేషన్ కేసులు 6530 మొత్తం 9180 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని, సీనియర్ సివిల్ జడ్జ్ జి.కలర్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే. కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టి.కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.అశ్విని, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# యూపీలో దిశా పటానీ నివాసం వద్ద కాల్పులు



ప్రముఖ సినీ నటి దిశా పటానీ కుటుంబం నివసిస్తున్న ఇంటి వద్ద కాల్పులు జరగడం ఉత్తరప్రదేశ్‌లో కలకలం రేపింది. బరేలీలోని ఆమె నివాసం ముందు శుక్రవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తులు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ, దిశా కుటుంబ సభ్యులంతా సురక్షితంగా ఉన్నారని, ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దాడి సమాచారం అందిన వెంటనే బరేలీ పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా దిశా పటానీ కుటుంబ నివాసం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై దిశా పటానీ సోషల్ మీడియా ద్వారా ఇంకా స్పందించనప్పటికీ, ఆమె కుటుంబ సభ్యులు పోలీసుల దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తున్నట్లు తెలిసింది. దిశా సోదరి ఖుష్బూ పటానీ ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యల కారణంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. భారత సైన్యంలో మాజీ అధికారిణిగా పనిచేసిన ఖుష్బూ, ప్రస్తుతం ఫిట్‌నెస్ ట్రైనర్‌గా కొనసాగుతున్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ఒక వర్గం మనోభావాలను దెబ్బతీశాయని, దాని పర్యవసానంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే ఆ వ్యాఖ్యలు ఏ అంశానికి సంబంధించినవి అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. దిశా పటానీ కుటుంబానికి భద్రత కల్పించామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో బాలీవుడ్ ప్రముఖుల భద్రత అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.


# చివరికి ఈ అమ్మడినే కెప్టెన్సీ వరించిందా..ఫుడ్ కోసం నానా గొడవలు



బిగ్ బాస్ హౌజ్‌లో ఐదో రోజు ఎపిసోడ్ ఆసక్తికర పరిణామాలతో సాగింది. హౌజ్‌కి తొలి కెప్టెన్ ఫైనల్ కావడం హైలైట్‌గా నిలిచింది. కెప్టెన్సీ టాస్క్ గేమ్‌లో చివరి వరకు నిలిచిన శ్రీజ గెలుపొందగా, ఆమె గెలుపుకి కారణమైన సంజనను కెప్టెన్‌గా ప్రకటించింది. దీంతో సంజనా మొదటి కెప్టెన్‌గా ఎంపికై, వారం రోజులపాటు లగ్జరీ ఫెసిలిటీస్ పొందే అవకాశం దక్కించుకుంది. కెప్టెన్సీ తర్వాత సంజనా తన రూమ్‌లోకి శ్రీజ, మనీష్‌లను ఎంచుకోవడంతో హౌజ్‌లో చర్చలు మొదలయ్యాయి. ఇమ్మాన్యుయెల్,భరణి ఒకగ్రూప్‌గా, హరీష్, ప్రియా, మనీష్‌లు మరో గ్రూప్‌గా, అలాగే రీతూ, పవన్ కళ్యాణ్, పవన్ వేరే వర్గంగా మారారు.మరోవైపు సంజనా–తనూజ క్లోజ్‌గా మాట్లాడుకు న్నారు. ప్రత్యర్థి టీమ్ సభ్యురాలు అయిన కూడా ఆమెని కెప్టెన్‌గా చేశారని హరీష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక ఇమ్మాన్యుయెల్ తనపై వస్తున్న బాడీ షేమింగ్ కామెంట్లపై అసంతృప్తి వ్యక్తం చేయగా, భరణి ఆయనకు సపోర్ట్ ఇచ్చాడు. ఇదిలా ఉంటే కెప్టెన్ సంజనా తనూజకు వంటలో స్పెషల్ ఆర్డర్ ఇవ్వడం వివాదానికి దారితీసింది. దీనిపై తనూజ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రచ్చ చేసింది. “ఇంటి లోపల ప్రతిరోజూ ఫుడ్ కోసం గొడవలు తప్పడంలేదు’’ అని ఇమ్మాన్యుయెల్ వ్యాఖ్యానించడం గమనార్హం. కెప్టెన్ అయ్యాక కూల్‌డ్రింక్స్‌ను కంటె స్టెంట్స్‌కి పంచాలనుకున్న సంజనా, “ముందు నన్ను ఇంప్రెస్ చేయాలి” అనే కండిషన్ పెట్టింది. దీనికి హరీష్ దొంగతనానికి తెగబడ్డాడు. ఈ సరదా సీన్ తర్వాత, ఇమ్మాన్యుయెల్ అడగడంతో హౌజ్‌మేట్స్‌ని జంతువులతో పోల్చింది సంజనా. రీతూ–చిరుత, పవన్ కళ్యాణ్–బ్లాక్ పాంథర్, భరణి – సింహం, ప్రియా –ఎలుగుబంటి, శ్రష్టి–నక్క, తనూజ– ఉడుత, హరీష్ –హైనా, శ్రీజ – ఎలుక, సుమన్ శెట్టి–తాబేలు, మనీష్–ఆనకొండ, ఫ్లోరా సైనీ–కోతి, ఇమ్మాన్యుయెల్– ఏనుగు, తాను – పులి అని పేర్లు పెట్టింది.ఆ తర్వాత హౌజ్‌లో ఫన్నీ స్కిట్ ప్రదర్శించారు. భార్యాభర్తల మధ్య జరిగే గొడవల ఆధారంగా రెండు కుటుంబాల మధ్య జరిగే కామెడీని “బతుకు జట్కా బండి” స్టైల్లో నడిపించారు. ఇందులో ఇమ్మాన్యుయెల్ – కూతురు, ప్రియా –తల్లి, సుమన్ శెట్టి–కొడుకు, శ్రీజ–అత్త, పవన్ కళ్యాణ్ –భర్త, రీతూ చౌదరీ –చెల్లి, భరణి–లాయర్, తనూజ– యాంకర్‌గా ఆకట్టుకున్నారు. స్కిట్ ఆద్యంతం నవ్వులు పూయించగా, ఎపిసోడ్‌కి హైలైట్‌గా నిలిచింది. చివరగా కెప్టెన్ సంజనా బాగా పర్ఫామ్ చేసిన వారికి థంబ్స్‌అప్ బాటిల్స్ గిఫ్ట్‌లుగా ఇచ్చింది. మొత్తంగా, ఐదో రోజు ఎపిసోడ్‌లో కెప్టెన్సీ రేసు, గ్రూపుల రాజకీయాలు, ఫుడ్ ఫైట్స్, ఫన్నీ మోమెంట్స్ అన్నీ కలిసి పూర్తి ఎంటర్టైన్మెంట్ పంచాయి.

# ఆమిర్‌ఖాన్ కొడుకుతో సాయిపల్లవి..

## సినిమా టైటిల్‌ను మార్చిన మేకర్స్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్, స్టార్ నటి సాయి పల్లవి జంటగా ఒక సినిమా రుపొందుతున్న విషయం తెలిసిందే. మొదటగా ఈ సినిమాకు ఏక్ దిన్ అనే టైటిల్‌ను ప్రకటించిన తాజాగా టైటిల్‌ను మార్చినట్లు తెలిపారు. ఈ సినిమాను తాజాగా మెరే రహెూ అనే టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఇక ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ – మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన ‘జానే తూ యా జానే నా’ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.





# మళ్లీ బిగ్ బాస్‌లోకి శివన్న..



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ఆసక్తికరంగా సాగుతోంది. సెలబ్రిటీలు, కామన్ పీపుల్ కలిసి పక్కాగా ఆట మొదలుపెట్టారు. ఇప్పటికే షో ప్రారంభమై అయిదు రోజులు గడిచాయి. మొదటి వారం నామినేషన్స్‌తో హౌస్‌లో టెన్షన్ స్టార్ట్ అయింది. ఎలిమినేషన్ చర్చకు దారి తీసింది. ఎవరు హౌస్ నుండి బయటికెళ్తారన్న ఉత్కంఠ ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ వారం నామినేట్ అయిన కంటెస్టెంట్లు చూస్తే.. శ్రష్ఠి వర్మ, ఫ్లోరా షైనీ, రీతూ చౌదరి, సంజనా గల్రానీ, తనూజా గౌడ, సుమన్ శెట్టి, రాము రాథోడ్, డీమన్ పవన్,ఇమ్మానుయేల్ ఉన్నారు. ఈ తొమ్మిది మందిలో ఒకరు ఈ వారం హౌస్ నుంచి ఎలిమినేట్ కాబోతున్నారు. సంజన ఎలిమినేట్ అవుతుంది అనుకుంటే ఆమెకి కెప్టెన్ పదవి ఇచ్చారు. దీంతో మిగతా వారిలో ఒకరు ఎలిమినేట్ కానున్నారు. అయితే హౌస్ నుండి ఎలిమినేట్ అయిన కంటెస్టెంట్లతో ప్రత్యేక ఇంటర్వ్యూల కోసం రూపొందించిన షో “బిగ్ బాస్ బజ్” మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉంది. ఈ సారి హోస్ట్‌గా ఎవరు వస్తారోనని జనం ఎదురుచూస్తుండగా, గత సీజన్‌లో సత్తా చాటిన శివాజీ ఈ రోల్‌ను చేపట్టడం ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజింగ్‌గా మారింది. గత సీజన్–8లో అర్జున్ అంబటి హోస్ట్‌గా వ్యవహరించ గా, ఈ సీజన్‌కు శివాజీ ఎంపిక కావడం విశేషం. బిగ్ బాస్ బటర్‌ఫ్లై ఎఫెక్ట్ పేరుతో శివాజీ ఈసారి తనదైన స్టైల్‌లో షోను నడిపించబో తున్నారు. బిగ్ బాస్ బజ్‌లో ఏముంటుంది అంటే.. ఎలిమినేట్ అయిన కంటెస్టెంట్‌ను స్టూడియోకు ఆహ్వానించి, వారితో హౌస్ కి సంబంధిం చి అనేక విషయాలు ఆరా తీయనున్నారు. ఎవరు కన్నింగ్ ఆట ఆడుతున్నారు? ఎలిమినేట్ అయ్యే కారణాలేమిటి?, ఎవరు స్ట్రాంగ్ ప్లేయర్స్, లాంటి అనేక ఆసక్తికర ప్రశ్నలతో శివాజీ వేడి పుట్టించను న్నారు. ఇప్పటికే బజ్‌కి సంబంధించి ప్రోమో విడుదల కాగా, ఇందులో శివాజీ తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీతో ఫ్యాన్స్‌ను అలరించారు. ఆయన హోస్టింగ్‌కు విశేష స్పందన రావడం ఖాయం అంటున్నారు ట్రేడ్ వర్గాలు. మొత్తానికి, బిగ్ బాస్ 9 హౌస్‌లో ఒకవైపు ఎలిమినేషన్ డ్రామా ఒకవైపు నడుస్తుండగా, మరోవైపు బిగ్ బాస్ బజ్ కూడా శివాజీ యాంకరింగ్‌తో కొత్త టర్న్ తీసుకోనుంది. ఇప్పుడు ఆసక్తి అంతా మొదటి ఎలిమినేటెడ్ కంటెస్టెంట్ గురించే? శివాజీ వారి వద్ద నుంచి ఏం రహస్యాలు రాబట్టతారు?

# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం



తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.



# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు

**వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం**

**సులభ దర్శనం... మెరుగైన వసతులు ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో కృషి**

**మొదటి దశలో 111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు**

**35.25 కోట్లతో అన్నదానసత్ర భవనం. నిర్మాణ పనులు ప్రారంభం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రత్యేక చొరవ తో 47.86 కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు**

**సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు**

**2027 నాటికి ఆలయ అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం**

**వేములవాడలో తీరనున్న ట్రాఫిక్ సమస్య , భక్తులకు అందుబాటులోకి రానున్న అన్ని వసతులు**





విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ -13: రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

మార్గం.. సుగమం..

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు వి.టి.డి.ఏ వైస్ చైర్మన్ %c% కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గార్ల ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.



ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కళ్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.

ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

కొత్త నిర్మాణాలకు : వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద ?150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, ?3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.



భీమేశ్వర ఆలయంలో పనులు : శ్రీ బద్దీ పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యధావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కళ్యాణ మండపం, హోమం, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.



రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి : వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ.సీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ : వేములవాడ ఆలయ అభివృద్ధి పై మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, వీ టీ డీ ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.

ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు

వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం

ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే

ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నది. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు, ప్రముఖుల సలహాలు, సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నాము. భక్తులకు సులభంగా.. వేగంగా దర్శనం కల్పిస్తం..ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు

ప్రణాళిక ప్రకారం పనులు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీ.టీ.డీ.ఏ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నాము. ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలకు ధన్యవాదాలు.

సందీప్ కుమార్ ఝా, వీ.టీ.డీ.ఏ.వైస్ చైర్మెన్, జిల్లా కలెక్టర్

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జండా ఎగరేద్దాం

**కష్టకాలంలో పనిచేసిన వారికి పార్టీ అండ**

**పార్టీ టికెట్లు అధిష్ఠానం చూసుకుంటుంది,కష్టపడి పని చేసిన వారికి ప్రాధాన్యత**

**నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, దిశా నిర్దేశం.**




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజాపాలనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యొక్క చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగురవేయాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డివిజన్ల అధ్యక్షులకు,ఇంచార్జిలకు నగర కాంగ్రెస్ నాయకులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం,తో పాటు అందరి పర్యవేక్షణలో కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని దీంట్లో ఎటువంటి సందేహం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక నాయకులు డివిజన్లలో కథానాయకులై పని చేయాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా చూడాలని ప్రతి ఇంటికి టచ్ చేయాలని నగరంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందని డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు దక్కేలా చూడాలని బతుకమ్మ చీరలు పంపిణీ లో భాగస్వామ్యం కావాలని నరేందర్ రెడ్డి సూచించారు.పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అందుకు నేనే ఉదాహరణ అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కార్పొరేటర్ టికెట్లు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని ఆది ఏఐసిసి చేతిలో ఉంటదని నరేందర్ రెడ్డి అన్నారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరమైనా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవలసిందే అని మేము ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ పార్టీ పదవులలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాల్సిందే అని నాకు ఎటువంటి గ్రూపులు లేవని అందరితో కలిసి నా శక్తి మేరకు పని చేస్తానని అన్నారు.మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారికి అక్కడక్కడ పోటీ చేసే అవకాశం రాకపోయినా వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వేరే రకంగా పార్టీ అయినా అవకాశం కల్పిస్తుందని నేను నల్లాల ఏళ్లుగా గమనిస్తున్నానని అన్నారు.ఈ సమావేశంలో పలువురు డివిజన్ల బాధ్యులు మాట్లాడుతూ కొంతమంది అధికారులు కనీస సమాచారం ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్లు చెప్పినట్టే వింటున్నారని నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో సెల్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,లాయక్,జీడి రమేష్,చర్ల పద్మ,ఖమ్రొద్దీన్,ఎలగందుల మల్లేశం,కుర్ర పోచయ్య,అబ్దుల్ రహమాన్ అన్ని డివిజన్ల అధ్యక్షులు,ఇంచార్జులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# హాస్టల్లోని విద్యార్థికి కరెంట్ షాక్: హాస్పిటల్ తరలింపు

**ఎస్టీ హాస్టల్ వార్డెన్ రాజగోపాల్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి**



భూపాలపల్లి జిల్లా 13 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర): హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థి భూష రాజుకు కరెంట్ షాక్ కు గురి అవ్వడంతో 100 పడకల హాస్పిటలకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ వంద పడకల ఆసుపత్రికి చేరుకొని గాయపడ్డ విద్యార్థి రాజన్న పరామర్శించి, అనంతరం మాట్లాడుతూ గొల్లబుద్దారం ఎస్టి హాస్టల్లో వార్డెన్ రాంగోపాల్ రెడ్డి విద్యార్థులను చెట్లు ఎక్కి కొమ్మలు కొట్టాలని చెప్పగా వారు కొమ్మలు కొడుతుండగా ఇద్దరి విద్యార్థులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. ఈ ప్రమాదం లో 9వ తరగతి రాజేందర్ విద్యార్థికి గాయాలు కాగా బాలుడిని జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రికి (వంద పడకల ) ఆసుపత్రికి తరలించి డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులచే పనులు చేపించి న వార్డెన్ రాంగోపాల్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి. అధికారులు కస్తూర్బా గాంధీ పాఠశాల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాల్పల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్ ,చిట్యాల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ,భూపాలపల్లి ఈరోజు గొల్ల బుద్దారం హాస్టల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా చూడాలి,స్థానిక ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు విద్యార్థులకు శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఇలాంటి మరొకసారి పునరావృతమైతే ధర్మసమాజ్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున అనేక రకాల ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు తెలియజేసిన మరి అధికారులను ప్రజా ప్రతినిధులను రోడ్డుమీదికిచ్చే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో కిరణ్ రాజేందర్ రమేష్ సంతోష్ ఆనంద్ పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో సందడి చేసిన హీరోయిన్, నిర్మాత కూతురు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): హీరోయిన్ ఐశ్వర్య రాజేష్, నిర్మాత హన్షిత రెడ్డి (దిల్ రాజు కుమార్తె), ప్రియాంక కలిసి భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ నిజామాబాద్ లో 15వ బ్రాంచ్ ను శనివారం ప్రారంభించారు.హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ సిల్వర్ జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోంది. జ్యువెలరీ కలెక్షన్స్ లో గోయాజ్ ప్రత్యేకమని తెలిపారు.దిల్ రాజు కుమార్తె, ఎంట్రప్రెన్యూర్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ అయిన హన్షిత రెడ్డి మాట్లాడుతూ కలెక్షన్స్ చాలా బాగున్నాయి నాకు ఎంతగానో నచ్చాయి మన సొంత ఊరు నిజామాబాద్ లో వివాహ, హల్దీ, వివిధ పండగలకు అన్ని సందర్భాలకు ఒకే చోట ఆభరణాలు దొరకడం నిజం గా అద్భుతం అని తెలిపారు. గోయాజ్ అధినేత ప్రియాంక మాట్లాడుతూ 1500 వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ విలాసవంతమైన సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విస్తృతమైన, అద్భుతమైన కలెక్షన్లతో ఇది ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవం ఇస్తుంది అని, దసరా సందర్భంగా తమ స్టోర్ ప్రారంభించి ప్రత్యేకమైన ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాం అని తెలిపారు. ఈ ఆఫర్లు సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు అందుబాటులో ఉంటాయి.రూ. 1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే - రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం.రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే - రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం.రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే - రూ. 12,500 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం.గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోనే అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి.మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి ఖీకన్ రిలేషన్స్ - 9573391749.

# జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా అధికార సంస్థ ఎం. నాగరాజు




నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో 71 - సివిలు, 15921 - క్రిమినలు, 96 - మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 50 - బ్యాంక్ కేసులు, 73 - సైబర్ క్రైమ్ కేసులు, 35 - ట్రాఫ్కో, 10446 - ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం - 26692 (పెండింగ్, ప్రి-లిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.5,00,95,000/- నష్టపరిహారం ఇప్పించగా, రూ. 3283184/- బ్యాంక్ కేసులలో రుణపరిహారం ఇప్పించడము మరియు సైబర్ క్రైమ్ కేసుల లో రికవరీ డబ్బులు రూ. 451245/- ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ శ్రీ ఎం. నాగరాజు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి శ్రీ పి.పురుషోత్తం రావు మరియు ఇతర న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కట్ట అనంత రెడ్డి, మంద నగేష్, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళి మోహన్‌కి కృతజ్ఞతలు తెలిపిన చంద్రప్రభ వాహన ఉభయ దారులు

కాణిపాకం సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణిపాకం బ్రహ్మోత్సవాలలో భాగంగా పదవ తేదీ బుధవారం జరిగిన చంద్రప్రభ వాహనంకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే మురళీమోహన్ కి 17 గ్రామాల ఉభయదారులు శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఊసో కేశవులు. రాజ్ కుమార్. నటరాజా. బాబు రాజేంద్ర. మనోహర్. చిరంజీవి. జయ తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.